
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 15, మే 2025
16 పేజీలు



# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


2వ పేజీలో...





2వ పేజీలో...

# ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- 90 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ భరోసా
- విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి
- రూ లక్ష కోట్లతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- ఐదేళ్లలో రాష్ట్రంలో 21 లక్షల ఇందిరమ్మ ఇండ్లు
- జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


16లో...

# సింగరేణి పాఠశాల కళ్యాణిఖనీ లోగో ఆవిష్కరణ


















# ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు





## 90 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ భరోసా

## విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి

## రూ లక్ష కోట్లతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## ఐదేళ్లలో రాష్ట్రంలో 21 లక్షల ఇందిరమ్మ ఇండు

## జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం మే 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం బోనకల్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలను చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పైసా ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేయడానికే కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య శాఖకు రూ 11, 600 కోట్లు ఖర్చుచేసి ప్రజలందరికీ వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులకు రూ 10 లక్షల తో రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ వైద్యపరంగా ఎటువంటి విపత్కర పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు భరోసాను కల్పిస్తున్నామన్నారు. పేదలకు వందరోజుల పని దినాలను, చదువుకునే పిల్లల కు మెరుగైన విద్య సౌకర్యాలను కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న విద్యాలయాలకు అదనంగా రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కళాశాలలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థులకు ఫీజులు మెంబర్స్ మెంటుతో ఉన్నత చదువులను చదివేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, 200 లోపు యూనిట్ల కరెంటు ను ఉచితంగా అందిస్తున్నామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణాయాన్ని మహిళలకు కల్పించడం జరిగిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. పదేళ్ల కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసిన పేద వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తున్నామని, రాబోయే ఐదేళ్ల కాలంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పావుల వడ్డీ రుణాలను గత ప్రభుత్వ కాలంలో పాలకులు విస్మరించినా, తిరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే మహిళలకు వడ్డీలేని రుణాలను అందించేందుకు రూ 21 వేల 600 కోట్లు తొలి ఏడాది కేటాయించడం జరిగిందని ఐదేళ్ల కాలంలో లక్ష కోట్లతో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం అడుగులేస్తున్నదని అన్నారు మహిళల కోసం ప్రభుత్వం అమలు చేసే పథకాలలో భాగంగా సౌరవిద్యుత్ ఏర్పాటు, ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు మహిళా శక్తి క్యాంటీన్ల కేటాయింపు లో ప్రత్యేక స్థానం కల్పిస్తున్నామని అన్నారు. రానున్న కాలంలో చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను వ్యాపారవేత్తలుగా కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా ను అందించడంతోపాటు గత పాలకుల విధానాలకు భిన్నంగా ఐకెపి ఆధ్వర్యంలో పండించిన పంటను కొనుగోలు చేసి తక్షణమే రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తున్నామన్నారు. అలాగే500 రూ.ల సన్నబియానికి బోనస్ను అందించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపిన భట్టి విక్రమార్క, ఉన్నత విద్య అభ్యాసానికి ప్రోత్సాహకాలతో పాటు యూపీపీఎస్సీ లాంటి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక చేతునందించి వారి ఉన్నతికి కృషి చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులైన 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధిని కల్పించేందుకుగాను ప్రభుత్వం ఈ ఏడాది తొమ్మిది వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన వారిని గుర్తించి జూన్ రెండు నాటికి వారికి రుణ మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందబోతున్న ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని తద్వారా సమాజంలో ఉన్నతంగా ఎదగడంతోపాటు కుటుంబానికి భరోసాను కల్పించేలా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ కాలంలో మిగులు నిధులు, ఆర్థిక వెసులుబాటు ఉన్నా ప్రజలను సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే కాకుండా వచ్చిన ప్రతి రూపాయి ప్రజల కోసమే వినియోగిస్తామని, ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజలకు భరోసా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమిల్ ఖాన్, ఆర్డిఓ నరసింహారావు, డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి, నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, చావా రామకృష్ణ, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, శీలం శ్రీనివాస్ రెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, జి. బాబురావు, మూల్పూరి. శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, శీలం అక్కిరెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, జంగా పుల్లారెడ్డి, లక్కిరెడ్డి.కృష్ణారెడ్డి, యన్నం సత్య నారాయణరెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్య దర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:**

భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వారం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**



శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు అభ్యసనా సామర్ధ్యాలను పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. స్థానిక అనంతారం మోడల్ స్కూల్లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను బుధవారం కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలుపరుచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై మరింత శ్రద్ధ వహించాలన్నారు. ఆంగ్లభాష, గణితంపై విద్యార్థులు మక్కువ పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదుల్లో లెర్నింగ్ లెవల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాదించిత అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9తరగతుల్లో అనుసరించాలని పెర్కొన్నారు. ఆర్.జె.డి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎసిజి శ్రీరాములు, ప్రొగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

## హాజరైన ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు,టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

ఐనవోలు,ప్రభాతవా

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో గల నూతన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతి ష్టాపన మహోత్సవం కోమల్లపెల్లి సంపత్ కుమార్ రూత్విక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు హాజర య్యారు.ముందుగా అర్చకులు గ వ్యాంత పూజలు, నిత్య ఉపాసన మంత్రన్యాసం గర్భాన్యాసం మూర్తి స్థాపన, ఎల్లమ్మ దేవి, గణపతి, సుబ్రమణ్య స్వామి విగ్రహాల ప్రతిష్టాపన, మహా పూర్ణాహుతి నూతన ఆలయ కుంభాభిషేకం, శాంతి కళ్యాణం నిర్వహించారు.ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం వేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు దేవాలయ నిర్మాణం దాతలను శేష వస్త్రాలతో సత్కరిం చి తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్ దేవాలయ నిర్మాణ దాత శ్రీ పర్వ సర్వేశ్వర్ రావు యాదవ్ కుటుంబ సభ్యులు ముఖ్య అర్చ కులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐ నవోలు మధుకర్ శర్మ వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది ఒగ్గు పూజారులు, నాయి బ్రాహ్మణులు రజకులు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు స్వాగతం పలికిన ఎంపీ ..డా.కడియం కావ్య ..

ప్రభాతవార్త సుబేదారి:

వరంగల్ పర్యటనలో భాగంగా వేయిస్తంభాల ఆలయానికి చేరుకున్న మిస్‌వరల్డ్ పోటీదారులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం నగరంలోని వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ యూనియన్ జిల్లా మహాసభలు

కేసముద్రం, మే 14, ప్రభాతవార్త

ఈనెల 18న స్థానిక లక్ష్మీసాయి గార్డెన్‌లో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి, సిపిఐ మండల కార్యదర్శులు మంద భాస్కర్, చొప్పరి శేఖర్‌లు తెలిపారు. ఈమేరకు బుధవారం కేసముద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మహాసభల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సుధీర్ఘంగా చర్చించి భవిశ్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఎఐటియుసి, సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ మహాసభలకు హాజరై తమ గళాలు వినిపిస్తారన్నారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వద్దేబోయిన లక్ష్మీనర్సయ్య, రాజబోయిన శ్రీను, నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, నగేష్, తాటికాయల యాకయ్య, గణేష్, సాయి పాల్గొన్నారు.



# పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తేసేందుకు సమ్మర్ క్యాంపు

పర్వతగిరి, మే 14, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ప్రభుత్వ సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పర్వతగిరి జడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అన్నారు. బుధవారం 15 రోజుల వేసవి శిక్షన శిబిరం నేటితో పది రోజులు పూర్తయిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు వల్ల విద్యార్థులలో దాగివున్న వివిధ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఈ శిక్షణ శిబిరం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా స్పొకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ వంటి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఆటల, వల్ల శారీరకంగా మానసికంగా దృడంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రథమంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు సరాసరి 60మంది విద్యార్థులు ఈ క్యాంపుకు హాజరవుతున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం పోషక విలువలతో కూడిన స్నాక్స్‌తో పాటు అరటిపండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మహంకాళి, రామస్వామి, పీఈటి సురేష్‌సార్, జయరావు, స్పోకెన్ ఇంగ్లేష్ మేడం సుప్రజ పాల్గొన్నారు.



# సుందరగిరిలో వెలగని హైమాస్ లైట్లు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో అభివృద్ధి కుంటుబడింది అనడానికి చిమ్మ చీకటే ఉదాహరణ గా చెప్పవచ్చు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్భాటంగా గ్రామం లో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ల పనితీరును పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరం. గత వారం రోజుల నుండి గ్రామం లో జరుగుతున్న వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల దృష్ట్యా కూడా హైమాస్ లైట్లను మారామ్మాత్తు చేస్తలేరని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు అంటున్నారు. కనీసం గురు, శుక్రవారం రోజుల్లో జరగబోయే బండ్లు తిరుగుట, రథోత్సవం దృష్ట్యా హైమాస్ లైట్లు వెలిగే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాణ్యత లోపంతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు అతి కొద్ది కాలం లోనే రిపేర్ రావడం దౌర్భాగ్యం అని అంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి

పినపాక ప్రభాతవార్త మే 14:



మండలంలో బుధవారం కురిసిన ఉరుములు మెరుపులతో భారీ వర్షానికి గడ్డంపల్లి గ్రామానికి చెందిన గొంది మాణిక్యమ్మకు చెందిన పాడి గేదె పిడుగు పడి మృతి చెందింది. సుమారు రూ.50,000 పాడిగదే మృతి చెందినదాని బాధితురాలు వాపోయింది.

## అడవి దున్న మృతి

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 14:



అశ్వాపురం రేంజ్ పరిధిలోని జగ్గారం పంచాయితీ లోని ఎర్రబొక్కల చెరువు అటవీ ప్రాంత లో మంగళవారం రైల్వే ట్రాక్ సమీపంలో ట్రైన్ ఢీకొని మగ అడవి దున్న మృతి చెందడం జరిగింది. స వ గా చా ం ం అందుకున్న వెంటనే అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ రమేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదతీరు ను పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించడం జరిగింది అని రేంజర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

పెనుబల్లి, మే 14 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కల్లూరు మండలం రఘునాథ గూడెం గ్రామానికి చెందిన రామిశెట్టి రామారావు (45) చికిత్స పొందుతూ మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. గత నెల 24వ తేదీన రామారావు తన ద్వి చక్ర వాహనంపై వెళుతుండగా టేకులపల్లి గ్రామంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కాటా వేసి ఉంచగా తన మోటార్ సైకిల్ ను రోడ్డుకు ఎక్కించే క్రమంలో అదుపు తప్పి కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు రక్త గాయాలు అవటంతో అక్కడే ఉన్న ఫిర్యాది, కాటా కూలీలు కలిసి వెంటనే పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం హాస్పటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి అన్నయ్య రామిశెట్టి కృష్ణయ్య పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదివాసీల జీవోలను కాపాడాలి

**-జీవో నెంబర్3 పై సుప్రీం కోర్టుకు ఆదివాసుల తరపున రివ్యూ పిటిషన్ వేయాలి**

**-ఐటిడిఏ పీవోకు ఏఎస్పీ సంఘం వినతి**

**భద్రాచలం(క్రైం), ప్రభాతవార్త :**

ఆదివాసీల జీవోలను కాపాడాలని, జీవో నెంబర్3పై సుప్రీంకోర్టుకు ఆదివాసీల తరుపున రివ్యూ పిటీషన్ దాఖలు చేయాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్‌కు ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ కమిటీ బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ జిల్లాల్లో కొందరు ప్రభుత్వ అధికారులు ఆదివాసీలను ఆదివాసి చట్టాలను గౌరవం లేని విధంగా చిన్న చూపుగా చూస్తున్నారని, ఏజెన్సీ మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు జీవో నెంబర్ 3ని కొట్టివేయబడిందని, ఆదివాసి నిరుద్యోగులను పక్క దోవ పట్టిస్తూ జీవో నెంబర్ 3 ప్రకారం ఆదివాసి నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను దక్కకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ నుండి 4 దపాలుగా నోటిఫికేషన్ విడుదలైన కనీసం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులకు 50 శాతం ఆదివాసుల రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన పాపన లేదని వాపోయారు. వాస్తవానికి అయితే జీవో నెంబర్ 3 పూర్తిస్థాయిలో కొట్టివేయబడలేదని, సుప్రీంకోర్టులో కొనసాగుతున్నదని కనుక ఏజెన్సీ జిల్లాల్లో ఉన్నటువంటి ప్రభుత్వాధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రికు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివాసుల తరపున రివ్యూ పిటిషన్ వెయ్యాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ఆదివాసుల జీవోలను కాపాడాలని విన్నవించారు. ఏజెన్సీ వాసులైన ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్థులు జీవో నెంబర్ త్రీ ని కాపాడడం కొరకు ఇప్పటికైనా ఉద్యమానికి కదలాలని, జీవో నెంబర్ 3 ప్రకారం ఏజెన్సీలో స్థానిక ఆదివాసి నిరుద్యోగుల తోనే ఉద్యోగాలు దక్కించుకునేలా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కారం గోపాల్, కోరం మురళి, సర్వేశ్వరరావు, వాగే వెంకటేష్, సమ్మయ్య, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.






# ఈనెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, మే 15,ప్రభాతవార్త:**

ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యా రాము అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సమ్మె పోస్టర్స్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ వెంటనే ఆపాలని ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు ప్రజలు సమ్మెలో ముందుండి సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను కాపాడుకొనుటకు అన్ని రంగాల ప్రజా సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధి కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ మే 20 న జరిగే సమ్మెకు వ్యవసాయ కార్మికులు రైతులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రాయల్ వెంకటేశ్వర్లు, సిఐటియు కో కన్వీనర్ గుంటుక కృష్ణ ,కంత్రి ప్రతాప్ పెయింటింగ్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ శ్రీను , హమాలి సంఘం పంచాయతీ కార్మికులు కేసు పాక రాంబాబు ,మండకృష్ణ, శంకర్, పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు.




## అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి ఎం. రాజేందర్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



బుధవారం భద్రాచలంలో గల మానవ సేవ వాలంటీర్ అనాధ వృద్ధాశ్రమం, శిషు గృహను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఎండీఆర్ టీబీ కేసులు, రికార్డులను తనిఖీ చేసిన డబ్ల్యూహెచ్‌వో టీం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**




భద్రాచలంలోని అదనపు జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రంను హైదరాబాద్ నుంచి వచ్చిన బ్యాక్టీరియాలజిస్ట్ డా.శ్రీని వాస్, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డా.బ్లెస్సీ ఎస్తేర్ బృందం బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎండీఆర్ టీబీ కేసులు 2024 రిపోర్టులను, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీవో టీబీ డా.పుల్లారెడ్డి, డా.మౌనికరెడ్డి, ఎన్‌టీఈపీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సేవలు వెలకట్టలేనివి...

**- జిల్లా సంక్షేమ అధికారి లెనినా**

**లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:**



గృహిణిగా, ఉద్యోగినులుగా మహిళల సేవలు వెలకట్టలేనివని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా అన్నారు. ఈరోజు లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల పదవీ విరమణ చేసిన సీడీపీఓ కనకదుర్గ, హెడ్ మాస్టర్ మేకల జ్యోతి రాణి, రేగళ్ళ అంగన్వాడీ టీచర్ రమాదేవి లకు ఐసిడిఎస్ లక్ష్మీదేవిపల్లి సెక్టార్ 1 ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా మాట్లాడుతూ... పదవీ విరమణ చేసినసన్మానం పొందిన ముగ్గురు మహిళా ఉద్యోగుల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తాయి అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త కరెంట్ మీటర్లు, వైరింగ్,లైట్లు , ఫ్యాన్ల తో కూడిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. పాల్వంచ సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సూపర్ వైజర్ రీ.రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ వందన సమర్పణ చేశారు. అంగన్వాడీ టీచర్ లు, ఆయాలు, సిబ్బంది, సన్మాన గ్రహీతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## జూన్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

జూన్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ తెలియజేశారు. బుధవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలంలోని హాల్ నందు న్యాయవాదులతో జరిగిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం కొరకు కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు.కక్షిదారులు రాజీ మార్గం లో కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పెంపుద లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 14 - ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దినికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంత్ర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్నా నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్య క్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, మౌలిక వసతులలో ఏ విధమైన అంతరాలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేస్తే సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేయటానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయ సర్వశక్తిమంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎ. నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎస్. సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెంలో ఈదురు గాలితో భారీ వర్షం

**అర్లగూడెంలో తాడిచెట్టు పై పిడుగుపాటు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని బుధవారం ఉదయం ఈదురు గాలులతో భారీ వర్షం పడింది. మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామం వద్ద పిడుగుపాటుకు తాటి చెట్టు దగ్ధమైంది. కొరస లక్ష్మయ్య అనే వ్యక్తికి చెందిన ఇంటి సమీపంలో పిడుగు పడడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే మండలంలోని అనేక గ్రామాల్లో భారీ వర్షం పడింది.



# ఉద్యోగుల ప్రతిభ ఆధారంగా జ్ఞాపికలను అందజేత

**- విద్యుత్‌శాఖ కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

**కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:**

ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక పోటీ తత్వాన్ని పెంచి వివిధ పారామీటర్లలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అఫ్ ది మంత్ పేరిట ఏప్రిల్ నెల జ్ఞాపికలను ప్రకటించామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. ప్రతి నెల ఉత్తమ పనితీరు అవార్డులు ఉత్తమ ఇంప్రూవర్స్ అవార్డులను ప్రతిభావంతులైన అధికారులకు, సిబ్బందికి అందజేస్తున్నామని, సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారన్నారు. ఇది వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని తెలిపారు.

**- ఏప్రిల్ నెలలో బెస్ట్ పెర్ఫార్మన్స్ అఫ్ ది మంత్ ప్రకటించిన వివరాలు...**

**(1) బీ.దేవ, ఎ.ఇ./ఆపరేషన్/టేకులపల్లి సెక్షన్**

**ఈ క్రింది పారామీటర్ల ఆధారంగా మెరుగైన పనితీరు కనపరిచిన వారికి అందిస్తున్నామని వివరించారు.**

1. సప్లై మెయింటెనెన్స్ ,
2. డీటీఆర్ నివారణ నిర్వహణ వైఫల్యాలను తగ్గించడానికి మరియు తద్వారా విద్యుత్ అంతరాయాలను తగ్గించడానికి,
3. వినియోగదారులందరికీ సత్వర సేవ కొత్త సర్వీస్ కనెక్షన్‌లను సకాలంలో విడుదల చేయడం, పనిచేయని మీటర్లను వెంటనే అమర్చడం, వాటి తనిఖీలు,
4. ఎనర్జీ ఆడిట్ కెపాసిటర్స్‌ని పెంచడం వంటి వినూత్న పద్ధతులను అనుసరించడం ద్వారా మెరుగైన చర్యలు తీసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించడం,
5. వర్క్ ఆర్డర్‌ల క్యాపిటలైజేషన్ యుటిలిటీ యొక్క మూలధన విలువను పెంచడానికి, ఈక్విటీ రాబడిని పెంచడానికి,
6. రెవెన్యూ వసూళ్లు.

ప్రతిభ కనపరచిన ఎస్.ఈ.లు , డి.ఈ.లు, ఏ.డి.ఈ.లు, ఏ.ఈ.లకు అవార్డులు ప్రకటించడం వలన గడచినా నెలలో రాని వారు ప్రస్తుత నెలలో వారి పనీతీరు మెరుగు పరచుకుంటున్నారని అన్నారు. ప్రతి నెల అవార్డులను ప్రకటించడం వలన పోటీతత్వం పెరిగి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందుతున్నాయని, అలాగే పనులను కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తి తో అత్యవసర వేళల్లో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలనందిస్తూ వారి ఆదరణ చూరగొనాలని కోరారు. ఆదేవిధంగా సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు అవార్డులతో ప్రోత్సహించడం వలన క్రింది స్థాయి ఉద్యోగులందరూ చురుకుగా పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగదారులకు ఏ చిన్న సమస్య వచ్చిన పరిష్కరించే విధంగా సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. తమ శక్తి సామర్థ్యాలను మరింత మెరుగుపరచుకోవడానికి, సిబ్బంది మధ్య సానుకూల పోటీ ఉండటం వలన, వినియోగదారులకు సేవలను, విద్యుత్ సరఫరాను మెరుగుపరచడం ద్వారా నష్టాలను తగ్గించడం, ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ఉపయోగపడతుందని ఎస్ఈ తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మే 20 సమ్మెను జయప్రదం చేయండి

**- లేబర్ కోడ్ బిల్లులు వెనక్కు తీసుకునే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తాం.**

**కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:**



కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్ లు అత్యంత ప్రమాదకరం వివిధ కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ విస్తృత ప్రచారం.ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పిలుపునిచ్చారు.కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్,పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు సంస్థల యజమానులకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి,కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని,సమ్మె లకి ప్రేరేపించినా,సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలో శిక్షలు ఉంటాయని పొందుపరచారన్నారు.ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు.ఈ సమ్మె కి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామకృష్ణ రాధాకృష్ణ శ్రీను రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

**కొత్తగూడెం లీగల్, మే 14 – ప్రభాతవార్త:**



కొత్తగూడెంలో ఉన్న భరోసా సెంటర్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం ఆకస్మికంగ సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి భరోసా కేంద్రం కు వేధింపులకు గురవుతున్న మహిళలు, ఆపదలో ఉన్న చిన్నారులకు పట్ల తీసుకుంటున్న చర్యల గురించి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.

## హైకోర్టు చీఫ్ జస్టీస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గవాయికి అభినందనలు తెలిపిన బార్

**కొత్తగూడెం లీగల్, మే 14 – ప్రభాతవార్త:**



దేశ సర్వోన్నత న్యాయస్థానం 52వ చీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ గవాయికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. చీఫ్ జస్టిస్ పదవిని అధిష్టించిన గవాయి ఒక దళిత కుటుంబంలో జన్మించి, తన మేధస్సుతో, న్యాయపరమైన విశ్లేషణతో దేశంలోని అత్యున్నత న్యాయపీఠాన్ని అధిరోహించడం గర్వకారణమని అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బి. మాధవరావు, కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, సభ్యులు ఉప్పు అరుణ్, మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఆదివాసీలకు క్రీడా సామాగ్రి పంపిణీ

**చుంచుపల్లి, మే 14 – ప్రభాతవార్త:**




నేషనల్ వైస్ చైర్మన్ కే ఉషారాణి, నేషనల్ చైర్మన్ పి ఆర్ ఓ నాగు బండి రమేష్ పిలుపుమేరకు పాలవాగులో ఆదివాసీలకు క్రీడా సామాగ్రి పంపిణీ – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని కొత్తగూడెం నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలవాగు గ్రామంలో వరల్డ్ వైస్ కన్జూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నేషనల్ వైస్ చైర్మన్ కే ఉషారాణి మరియు నేషనల్ చైర్మన్ నాగు బండి రమేష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం కుదిరిందని, సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి ఆదివాసీ పిల్లలకు వేసవి సెలవుల్లో వినోదానికి అవసరమైన క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను తెలుసుకొని, రోడ్డు, తాగునీరు, ఆసుపత్రి వంటి మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించారు. పాము కాటుకు ఆసుపత్రి లేక ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని గుర్తించి, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిమం, సందేబోయిన సంపత్ కుమార్, గాంధీ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా సమాన హక్కులు, సదుపాయాలు ఉండాలి” అంటూ నిర్వాహకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కార్మిక హక్కుల పై దాడిని ప్రతికడించండి :జేఏసీ


**రుద్రంపూర్, మే 14 – ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయాలని పర్మినెంట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ తీసుకురావాలని యూనియన్ల మనుగడ లేకుండా చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మే 20 సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ (జేఏసీ ) ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, టిజిబికేఎస్, ఐఎఫ్టియు నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ... సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించడం వల్ల కార్మికుడు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టపోతారని, లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేర్ గా మార్చి లేబర్ కు అనుకూలంగా ఉండే అధికారిని యాజమాన్యానికి అనుకూలంగా మారుతాడని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మల్లిఖార్జున్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉద్యోగికి చెల్లించే అలవెన్సులు అతని మూలవేతనంలో 50 శాతానికి మించకూడదని నిబంధన ఈ కోడ్ లో ఉందని దీనివల్ల వేతనాల్లో భారీ కోత పడుతుందని అన్నారు. ఎనిమిది గంటల పనిని రద్దుచేసి 12 గంటల పని విధానం ప్రవేశ పెట్టాలని కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాల మార్పు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టయ్య, ఉమాయిన్, మధు కృష్ణ, బూట్ల రాజేశ్వరరావు, సత్తార్, అశోక్, అయిమస్, సంధ్య బోయిన శ్రీనివాస్, సీహెచ్ కుమారస్వామి, రాజేందర్, మల్లిఖార్జున్, రోషన్, భాను, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇస్మాయిల్ మృతి

**- భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్ పాషా**

**కొత్తగూడెం లీగల్, మే 14 – ప్రభాతవార్త:**



డివికె యూత్ సభ్యులు అలి సోదరుడు ఇస్మాయిల్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఇస్మాయిల్ భౌతికకాయనికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగ ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, వైఎస్ఆర్ యూత్ యాంద్ర మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత

- ముందస్తు ప్రనాళికతో అభివద్ధివైపు అడుగులు వేస్తున్నాం
- అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వం
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, మే 14 – ప్రభాతవార్త:**

నియోజవర్గ అభివృద్ధి ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచి కంటి నగర్, పాలకోయ తండా, నవభారత్, జగ్గు తండా, గోవర్ధనగిరి కాలనీ, కొమ్ముగూడెం గొల్లగూడెం, సీతారామపట్నం, ప్రియదర్శిని కాలనీలో రూ: 2 కోట్ల 65 లక్షల నిధులతో సీసీ రోడ్డు లు, సీసీ డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... ముందస్తు ప్రణాళికతో నియోజవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాని తెలిపారు. బస్తీలు గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వని నియోజకవర్గంలో ప్రతి బస్తీలో, గ్రామంలో రోడ్లు డ్రైన్ లు నిర్మించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మొదలైన పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని అన్నారు. గడిచిన ఏడాది కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, రెహమాన్, కరీం, అహ్మద్ జానీ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, రాజేష్, జిలానీ, శంకర్ నాయక్, రవి, రాంబాబు, బాలు, కుమార్, ప్రసాద్, తంతానపల్లి వెంకన్న, జలీల్, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, సిపిఎం జిల్లా నాయకులు అన్నారపు సత్యనారాయణ, దొడ్డ రవి, తులసీరామ్, కే సత్య, పాల్వంచ సిఐ, ఎస్సై, మిషన్ భగీరథ ఏడి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల స్థల సేకరణలో ఘర్షణ వాతావరణం

- ప్రభుత్వ భూ సేకరణలో అధికారుల విఫలం
- మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల అందని ద్రాక్షల మారునున్న వైనం
- మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్న భూ సేకరణలో అధికారులు జాప్యం...





**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండల కేంద్రంలోని సీతయ్ గూడెం వెళ్లే మార్గం వెంట ప్రభుత్వ స్థలంలో ఇటుకల బట్టీ లు నిర్వహిస్తుండగా ఆ భూమిని స్వాధీనపర్చుకునే అందుకు స్థానిక తాసిల్దార్ తన సిబ్బందితో బుధవారం వెళ్లి బట్టీలు తొలగించవలసిందిగా తెలియజేస్తుండగా ఈ భూమి మాది అంటూ అదే గ్రామానికి చెందిన కొందరు అధికారులతో వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది అక్కడే ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తొలగించేందుకు రెవిన్యూ అధికారులు ప్రయత్నం చేయగా వాటిని అడ్డుకొని ఈ భూమి మా తాతల తరాల నుండి మా స్వాధీనంలోనే ఉంది మాదే అంటూ అధికారులతో తెలపడంతో మీ వద్ద ఏమన్నా ఆధారాలుంటే చూపాలని అధికారులు అడగగా అలాంటి ఏమి లేవు అయినా ఈ భూమి మాదే అంటూ అడ్డుకోవడంతో దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి తొలగించే క్రమంలో షెడ్లను తొలగిస్తే చావనైనా సస్తాము గాని ఈ భూమిని వదిలిపెట్టేది లేదని తెగేసి చెప్పి తాడుతో ఇక్కడే ఉరేసుకొని చనిపోతామని వాదించడంతో చేసేదేమీ లేక అధికారులు అక్కడినుండి జారుకున్నారు దీంతో మండలానికి ఎంతో కష్టపడి అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వము నుండి మండలానికి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించగా. ప్రభుత్వ స్థల సేకరణ జిల్లా కలెక్టర్కు అప్పగించగా కలెక్టర్ తాసిల్దార్ కు వీలైనంత త్వరగా మండలంలో జూనియర్ కళాశాలకు అనువైన ప్రభుత్వ స్థలమును సేకరించవలసిందిగా ఆదేశాలు జారీ చేయడంతో. జూనియర్ కళాశాలకు అనువైన ప్రభుత్వ స్థలమును అక్రమంగా ఇటుక బట్టీలు నడిపిస్తున్న ప్రభుత్వ స్థలమును గుర్తించారు ఈ స్థలం సుమారు రెండు ఎకరాల్లోపు ఉన్నందున కళాశాలకు ఈ స్థలాన్ని అప్పగించే అందుకు అధికారులు గత కొన్ని రోజుల నుండి ప్రయత్నాలు జరుగుతున్న అధికారులు మాత్రం విఫలమారుతున్నారని చెప్పవచ్చును అందుకు ఉదాహరణ బుధవారం జరిగిన ఘటనలో రెవిన్యూ లో శాఖలో అటెండర్ నుండి తాసిల్దార్ వరకు సుమారు పది నుంచి 15 మంది సిబ్బందితో వచ్చి గంటల కొద్ది సమయం వెచ్చించిన స్థలాన్ని ఇచ్చేదే లేదంటూ అధికారులను అడ్డుకోవడంతో అక్కడినుండి అధికారులు జారుకోవడం చూస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భూ సేకరణలో అధికారులు చేతులెత్తేసినట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు అయినా మండలంలో వందల ఎకరాలు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం దొరకపోవడం దురదృష్టకరం అని పేద విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ఆరోపిస్తున్నారు ఇది ఇలా ఉండగా మండలంలో ఎక్కువ గ్రామాల నుండి పేద విద్యార్థులు పట్టణానికి వెళ్లి చదువుకోలేక చదువు మధ్యలోనే మానేసి చదువుకు దూరమవుతున్నందున ఎమ్మెల్యే సొరవతో మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తే అధికారుల స్థల సేకరణ లో జాప్యం చేస్తే మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల అందని ద్రాక్ష లాగే మిగిలిపోతుందని విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు జాప్యం చూస్తే కలెక్టర్ ని కలిసైనా కళాశాలను కాపాడుకుంటాం అని విద్యార్థి సంఘాలు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది.

# విద్యార్థులకు ఉపయోగపడే కోర్సులు అందుబాటులో

- ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు

**లక్ష్మీదేవిపల్లి, మే 14 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఉన్నత విద్య పరంగా, ఉద్యోగ అవకాశాల పరంగా ఎంతగానో ఉపయోగపడే కొత్త కోర్సు లు అందుబాటులోకి వస్తున్నాయని కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.పూర్ణచంద్రరావు తెలిపారు. కళాశాలలో ప్రస్తుతం ఉన్న బి.ఏ, బి.ఎస్ సి, బి.కాం. కోర్సులకు అదనంగా నూతనంగా బి. ఎస్ సి. డైరీ సైన్స్, బి. ఎస్ సి . డేటా సైన్స్ కోర్సు లు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటితోపాటు తినిదీశ కోర్సు లలో భాగంగా బి.కాం. ఈ కామర్స్ మరియు బి.ఎస్ సి. డిజిటల్ ఎలక్ట్రానిక్స్ ఉన్నాయని తెలిపారు. ఈ తినిదీశ కోర్సు లలో చదువుతో పాటు ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇచ్చి ప్రతి నెలా కొంత జీతాన్ని కూడా ఇస్తుందని, చదువు పూర్తయిన తర్వాత విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగ జీవితంలో సెటిల్ అయ్యేవరకు తోడ్పాటునిస్తుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరమైన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, కొత్త కోర్సు ల ద్వారా ప్రయోజనాన్ని పొందాలన్నారు.




# బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

**పాల్వంచ, మే 14 – ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు కలవర్టులు కాలువలు మిషన్ భగీరథ పైప్ లైన్ మరియు వీధి దీపాలు ఇతర సమస్యలను కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి గత సంవత్సరం క్రితం బాపూజీ నగర్ లో రెండు కలవర్టులు కు నిధులు విడుదల అయినప్పటికీ కూడా నిర్మించలేదని ప్రజలు ఈ విషయమై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యని కలెక్టర్ గారి దృష్టికి కూడా గతంలో తీసుకెళ్లామని చెప్పారు అదేవిధంగా రజిని స్కూల్ పక్కన గల హమాలిని కాలనీ నుండి వనమా కాలనీ వెళ్లే ప్రధానం రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కూడా రోడ్డు నిర్మించలేదని పలు ఏరియాలో కాలువలు లేక రోడ్ల పైకి మురుగునీరు చేరి ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కొత్తగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు కొన్ని ప్రాంతాల్లో పనిచేయట్లేదు అని మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా ప్రశాంత్ నగర్ హమాలీ కాలనీ ఇంకా ఇతర ఇతర ఏరియాలకు కలెక్షన్ ఇవ్వలేదని ఈ సమస్యలన్నిటిని సకాలంలో పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడాలని సమస్యలను దుర్గాప్రసాద్ వివరించి అనంతరం వినతి పత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సుజాత గారు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టా బాబురావు మరియు బిఆర్ఎస్వి సభ్యులు దీపక్ మెహతాబ్ మోహన్ వలి అజ్జు శ్రీనివాస్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# 50వ రోజుకు చేరుకున్న కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల నిరాహార దీక్ష

**పాల్వంచ, మే 14 – ప్రభాతవార్త:**




కేటీపీఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులుగా పనిచేసిన వారిని ఆర్టిజన్లగా తీసుకోవాలని కోరుతూ కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 50 రోజుకు చేరుకుంది. ఆరవ దశ నిర్మాణ కార్మికులు గా చేసి ఐడి నెంబర్ కలిగి ఉన్న అందర్నీ కూడా కేటీపీఎస్ ఏడోదశ నూతన కర్మాగారంలో ఆర్టిజన్లుగా తీసుకుంటామని హామీ ఇచ్చి విస్మరించారు. దీన్ని నిరసిస్తూ నిర్మాణ కార్మికులు ఆందోళన చేస్తున్నారు.. సదర్ కార్మికులకు అన్ని కార్మిక సంఘాలు, రాజకీయపక్షాల మద్దతు ఉన్నా కూడా ఇప్పటివరకు టీజీ జెన్కో యాజమాన్యం స్పందించకపోవడంపై నిర్మాణ కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ 6 వ దశ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు హాతిరా మాట్లాడుతూ హాథిరాం మాట్లాడుతూ.... కేటీపీఎస్ సందర్శనకు వచ్చిన టీజీ జెన్కో చైర్మన్ కు వినతి పత్రం సమర్పిస్తే త్వరలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చి కూడా నెల రోజులు దాటిందని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

# ఇల్లు లేదు పించాన్ లేదు ఎట్లా బతకడం....

### నాలుగేండ్లకింద భర్త మృతి దీనస్థితిలో నిరుపేద కుటుంబం......

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల ధామెర గ్రామానికి చెందిన సాతూరి సామేల్ కుటుబం దిన స్థితిలో ఉంది.....వివారాలకు వెళితే సామేల్ పుట్టుకతో వికలాంగుడు ఎడమ కన్ను కాయ కాసి పలు డాక్టర్లను సంప్రదించగా ఫలితం లేకపోయింది పిల్లలు లేనందున చిన్న వయసులో కూతురును పెంచుకొని వారు ఆమెకు ఉన్నత చదువులు చదివించారు పెండ్లి ఈడుకు వచ్చిన కూతురు రాధ భర్త నాలుగేండ్ల కింద భర్త మృతి చెందగా కాలం ఎల్లబోసుకుంటూన్నమని మీడియాకు వివరించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం లేదని అవేధన చేస్తున్నారు అదే క్రమములో గుంట స్థలాన్ని కొనుగోలు చేసి చిన్న గుడిసెలో ఉంటున్న క్రమంలో బుధవారం కురిసిన గాలి వానకు చెట్టు విరిగి గుడిసె మీద పడగా గుడిసె తో పాటు వంట సామాగ్రి ధ్వ వసం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు..




## అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలి........

### దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 1991 లో ప్రభుత్వం హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల పరిధిలోని దండేపల్లి గ్రామానికి చెందిన ఖిసర్వే నెంబరు ఖి439 లో గల భూమిని "289 "మంది దళిత కుటుంబాలకు ప్రభుత్వం కేటాయించింది .ఇట్టి భూమిని గుంటూరు పల్లె గ్రామానికి చెందిన కమ్మ సామాజిక వర్గం వారు అక్రమంగా 63 ఎకరాల 15 గుంటల భూమిని కేవలం 33 మంది పేరున ధరణిలో పట్టాలుఖి పాసుపుస్తకాలుఖి పొంది ఆ భూమి నుండి దళితులను బలవంతంగా వెళ్లగొట్టి వారి ఆధీనంలో ఉంచుకున్నారు .కావున ఈ ప్రభుత్వం కేటాయించిన భూమిని ఉన్నత సామాజిక వర్గాలకు చెందిన వారు ధరణిలో అక్రమంగా పట్టా చేసుకున్న వారిపైన చట్టరీత్యా చర్య తీసుకుంటూఖి ప్రభుత్వ భూమిని నిబంధనఖికు విరుద్ధంగా పట్టా చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటూ అక్రమ ధరణి పట్టాలను రద్దు చేస్తూ దళితులకు సొంత భూమి హక్కు కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ గడ్డం రాజనర్సు ఆరేపల్లి చంద్రమోళి తండ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.....




## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి....

### సీపీఐ మండల కార్యదర్శి.ఉట్కూరి.

రాములుప్రభాత వార్త ఎల్కతుర్తి

ఈనెల 26 27 తేదీలలో జరిగే మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ మండల కార్యదర్శి ఊత్కురి రాములు అన్నారు పేద ప్రజల కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ అని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటాలు చేసిన చరిత్ర మాధని ఆయన అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో భూ పోరాటాలు నిర్వహించి పది లక్షల మంది నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అని అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చేసి ఘనత సిపిఐ దే అన్నారు ఈనెల 18న ఎల్కతుర్తి మండల మహాసభ జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ సిపిఐ మండల సహయ కార్యదర్శి శనిగరపు రాజకుమార్ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిమ్మల మనోహర్ గడ్డం రాజనర్సి ఇంజాల పోశయ్య పిన్ రెడ్డి మోహన్ రెడ్డి ఆరేపల్లి చంద్రమోళి సుర మొగిలి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్యము అందించాలి

### పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్ డిమాండ్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

చింతగట్టు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇటీవల పెరాలసిస్ వచ్చిన సందర్భంగా రోహిణి హాస్పిటల్లలో చేరిపించగా అతనికి లక్ష రూపాయలు వైద్యము ఖర్చులు అవుతుందని వైద్యులు తెలుపగా ఆర్థిక ఇబ్బందులతో ఉన్నానని ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి పెండింగ్ బిల్లులు రాక తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఉన్నారని అన్నారు ,ఇటీవలే తన కుమార్తె వివాహం చేశానని అంతేకాకుండా ప్రతినెల హౌసింగ్ తీసుకున్న



లోను డబ్బులు ఖర్చుకే సరిపోతున్నాయని అన్నారు .ఈ సందర్భంలో ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ కుటుంబంతో సుఖశాంతులతో ఉండాలని జిపిఎఫ్ డబ్బులు ,డిఏలు ,పిఆర్సి అతి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ సెలెక్ట్ అయిన క్యాడేట్లకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :

14 మే 2025 బుధవారం నుండి పదిరోజుల వరకు హుజరాబాద్‌లోని కిట్స్ సింగాపురం కళాశాలలో జరుగు అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్‌కు యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పదవ తెలంగాణ బెటాలియన్ క్యాడేట్లు ముగ్గురు సెలెక్ట్ కావడం జరిగింది. సీనియర్ అండర్ ఆఫీసర్. కె నివేదిక, భాను రేఖ, ఎండి బాబా లను ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ అభినందించారు. కళాశాల ఆర్మీ విభాగం ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ యస్ స్వామి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల క్యాడెట్లు ఈ క్యాంపులో పాల్గొని లీడర్షిప్ సంస్కృతి సాంప్రదాయాలు నైపుణ్యాలు ఎక్స్చేంజ్ జరుగుతుందని, గొప్పలీడర్‌కు ఉండే లక్షణాలను అలవర్చుకొని కళాశాల పేరును జాతీయస్థాయిలో తీసుకెళ్లాలని ఆశించారు. అదేవిధంగా సిఎటిసి 1 క్యాంప్ మామునూరులో జరుగుతుందని ఈ క్యాంపుకు పదిమంది క్యాడెట్స్ వెళ్లడం జరిగింది. క్యాంపు నుండి మెలకువలు డ్రిల్, ఫైరింగ్, కల్చరల్, మ్యాప్ రీడింగ్, ఫైర్ ఫైటింగ్ మొదలగు విషయాలలో నైపుణ్యం పొంది రావాలని కోరారు.




## డిప్యూటీ సిఎం భట్టీవిక్రమార్కకు సిపిఐ వినతి

### - రాజీవ్ యువ వికాసంలో తెలంగాణ ఉద్యమ కారులకు, జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి: సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాస పథకంల తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టుకు ప్రాధాన్యత కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క మల్లును కోరారు. బుధవారం మండలంలోని కలకోట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భట్టీ విక్రమార్క మల్లు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున్న ఉద్యమించి తన సమయాన్ని, జీవితాన్ని ధారపోశారని, నేడు ఆ విద్యార్థులు, యువకులు ఉపాధి లేక అనేక కష్టాలు పడుతూ జీవితంలో వాణించలేని పరిస్థితి నెలకొనదని భట్టీకి ఈ సందర్భంగా ఆయన తెలపారు. వీరితో పాటు తెలంగాణ కోసం పోరాడిన నాయకులు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. కలం । కార్మికుల్లాగా రోజువారి జీతం లేకుండా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, ప్రజల సమస్యలను వెలికితీస్తూ, జర్నలిస్టు వృత్తిని ప్రాధాన్యత తీసుకొని రాజీవ్ యువ వికాసంలో అర్హులుగా గుర్తించాలని భట్టినీ కోరినట్లు ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మత్స్యశాఖ సొసైటీ ఛైర్మన్ బలుగూరి అచ్చయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, యంగల యేలేషు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా భూభారతి రెవెన్యూ సదస్సులు

### - తహసిల్దార్ అన్సెట్టి పున్నం చందర్

బోనకల్, ప్రభాతవార్త:



బోనకల్ మండల పరిధిలోగల ముష్టికుంట్ల గ్రామం, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నేడు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది టీం 1 పరిధిలో ముష్టికుంట్ల గ్రామ రైతు వేదిక నందు భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగింది ముష్టికుంట్ల గ్రామం సంబంధించి 185 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ అలిశెట్టిపున్నం చందర్ చందర్ మధిర తాసిల్దార్ రాంబాబు లుతెలిపారు బ్రాహ్మణపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 53 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

# నయనానందకరం నరసింహస్వామి వారి నదీవిహారం

-కన్నులపండువగా చోరోత్సవం
-దర్శించి తన్మయత్వంతో పులకరించిపోయిన భక్తజనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి జయంతోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నారు. బ్రహ్మోత్సవాలకు శనివారం అంకురార్పణ చేయగా ఆదివారం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, ఎదుర్కోలు ఉత్సవం, సోమవారం శ్రీస్వామి వారి



తిరుకళ్యాణ మహోత్సవం, మంగళవారం సాయంత్రం శ్రీస్వామి వారి రథ సేవ వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ



క్రమంలో బుధవారం శ్రీస్వామి వారి తెప్పోత్సవం కార్యక్రమం దేవస్థాన అధికారులు నయనానందకరంగా సాగింది. దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీస్వామి వారి పెరుమాళ్ళను ప్రత్యేకంగా అలకరించిన పల్లకీలో తీసుకుని వచ్చి గోదావరి నదీ తీరం వద్ద ముస్తాబైన తెప్ప (పడవ)పై ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా వేదపండితుల వేదమంత్రాల నడుమ, ధూపాల నడుమ నదీ విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. విహరిస్తున్న స్వామి వారిని దర్శించి భక్తజనం తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పడవ యజమాని, గజ ఈతగాడు అయిన కరుకు ప్రసాద్‌ను శ్రీస్వామి వారి శాలువాతో




సత్కరించారు. రాత్రి స్వామి వారిని అశ్వవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనేకమంది మహిళా భక్తులు తిరువీధి సేవలో వచ్చిన స్వామి వారికి హారతులు పట్టి, పుష్ప,ఫల, ప్రసాదములు నివేదించి నీరాజనం పలికారు. ఈ క్రతువులోనే చోరోత్సవాన్ని నిర్వహించారు. దేవస్థాన సిబ్బంది, ఎస్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన చోరోత్సవం చూపరులను ఆకట్టుకుంది. అర్చకస్వాములు చోరోత్సవం యొక్క విశిష్టతను భక్తజనులకు వివరించారు. చోరోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి మెమెంటోను బహూకరించారు.

# రుణాల మంజూరులో దళారుల దందా..

-నిండా మునుగుతున్న రైతులు..
-అధికారులు మౌనం విడాలని వేడుకలు
-రుణం కావాలంటే 50,000 ఇవ్వాల్సిందేనా?

ఇల్లందు టౌన్, మే 14, ప్రభాతవార్త:

రైతు వ్యవసాయం చేయాలంటే ప్రస్తుతం కత్తి మీద సాములా మారింది. అధికమైన పెట్టుబడులు, పెరుగుతున్న అప్పులు, దానికి తోడు వడ్డీలు. వాటిని భరించలేక, వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నాడు. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ తీవ్రంగా నష్టపోతున్నాడు. ఇక ఈ భారాన్ని భరించలేక బ్యాంకుల వద్ద వెళ్తే దళారి కాచుకు కూర్చున్నాడు. అధికారుల కంటే ముందే గేటు వద్ద దళారులే ముందు రైతు వద్ద రేటు మాట్లాడుకొని డబ్బులు గుంజుతున్నారు. తమ భూములకు సంబంధించిన దస్త్రాలను కుదువబెట్టి లోన్ తీసుకుందామని వెళ్లిన రైతులకు సైంధవుల్లా



అడ్డుపడుతున్నారు. రెవెన్యూ కార్యాలయంలో వన్ బి లో పేరు ఉన్నా, పట్టాదారు పాస్ పుస్తకం చేతిలో ఉన్నా రుణాలు మంజూరు గాని దుస్థితి. మండలంలోని పలువురు రైతులు మార్ట్ గేజ్ రుణాలు పొందేందుకు బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. అయితే అధికారుల కంటే ముందే దళారికి సుమారు 50 వేల రూపాయలు సమర్పించుకుంటే ఆ రుణం పరిస్థితి అంతే సంగతులు. రైతులను ఆదు ఆదుకునేందుకు ప్రభుత్వాలు అనేక పద్ధతుల్లో ప్రయత్నాలు చేస్తుండగా దళారుల రూపంలో గండికొడుతున్నారు. రుణం పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఒకవేళ దళారిని కలవకుండా బ్యాంకులో ప్రయత్నిస్తే ఎన్ని రోజులైనా ఫైల్ కదలదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది బ్యాంక్ అధికారులు, సిబ్బంది కూడా దళారులకు పూర్తిగా సహకరిస్తుండడంతో రైతులకు కష్టాలు మరింత ఎక్కువ అవుతున్నాయి. రుణాల సరళీకరణ, లబ్ధిదారుల ఎంపిక అనే పదాలు కేవలం కాగితాలకే పరిమితం అయిపోతున్నాయి. దీంతో రైతులను ఆదుకునే నాధుడు లేకుండా పోయిన స్థితి. ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు అనుకూల పథకాలు కాస్త దళారులకు చక్కటి ఆదాయ మార్గంగా మారిందని విమర్శలు లేకపోలేదు. ఈ విధంగా పరిస్థితులు కొనసాగితే రైతు పంట పండించడం అసాధ్యమనే చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళారులను నిలువరించి రైతును నిలబెట్టాలి. లేనిపక్షంలో రైతు సహనం నశిస్తే సమాజానికే తీవ్ర నష్టం వాటిల్లుతుందనే విషయాన్ని గ్రహించాలని పలువురు కోరుతున్నారు.

# బార్ అండ్ రెస్టారెంట్‌పై అంత అమిత మమతమైన ప్రేమ ఎందుకో..?

బార్ నుంచి బెల్టుకు తరలుతున్న మద్యం...!
బార్ సిసి పుటేజ పరిశీలిస్తే మద్యం రవాణా బయటపడును...!
ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

వైరా,మే14,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో బార్ అండ్ రెస్టారెంట్లు రెండో నిర్మించారు. బార్ అండ్ రెస్టారెంట్లు కొద్దిరోజులు సజావుగానే కొనసాగాయి. ఆ తర్వాత ఏమైందో ఏమ తెలియదు కాని రెస్టారెంట్ తీసివేసి బార్‌గా మార్చి ఎమ్మార్పీ ధరలకు విక్రయించడం మొదలుపెట్టారు. అపనపటి నుంచి ఈ దందా షురూ అయింది. అక్రమంగా మద్యంను గుట్టుచప్పుడు కాకుండా బార్ అండ్ రెస్టారెంట్ నుంచి బెల్టు షాపులకి తరలిస్తున్నారు. రాత్రికి రాత్రులు ద్విచక్ర వాహనాలపై బస్తాల్లో కట్టుకొని చట్టుప్రక్కల గ్రామాలకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఈ దందా మొత్తం బార్ అండ్ రెస్టారెంట్‌లో ఉన్న సిబ్బంది మద్యాన్ని తరలిస్తున్నారు. బాటల్‌పై రూ.10ల నుంచి రూ.20ల వరకు అదనంగా బెల్టు షాపులు నిర్వాహకులకి ఇస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా బెల్టు షాపు యజమానులు మద్యం కొన్నవారికి గ్లాసు, వాటర్ ఉచితమంటూ ఆఫర్లు ఇస్తున్నారు. ఇలాంటి బెల్టు షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీస్ విభాగాల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బార్ అండ్ రెస్టారెంట్‌లో సిసి పుటేజీ పరిశీలిస్తే మద్యం తరలించే పుటేజ్ బయటపడుతుంది. అయినా కాని ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా ఎవరైనా తెలిసిన వారు ప్రశ్నిస్తే బార్ అండ్ రెస్టారెంట్‌లో సిబ్బంది వారిపై దురుసుగా మాట్లాడి దాడి చేస్తున్నారు. ఈ దందా అంతా వారికి తెలిసిన కాని ఎక్సైజ్ అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల బార్ అండ్ రెస్టారెంట్ వారిపై ఎక్సైజ్ అధికారులకు ఎంత అమితమైన ప్రేమగా ఉన్నారో తెలుస్తుంది. స్థానిక ఆర్కె బార్ అండ్ రెస్టారెంట్ నుంచి పట్టపగలే మద్యాన్ని చుట్టుప్రక్కల గ్రామాలు



పాతపినపాక, పల్లిపాడు, కొణిజర్ల, గన్నవరం సరిహద్దుల్లో బెల్టుషాపులకు మద్యం యదేచ్ఛగా తరలిపోతుంది. మద్యం దుకాణాల్లో చీప్ లిక్కర్ క్వార్టర్ మద్యం రూ.130లు ఉండగా అదనంగా రూ.10లకి బెల్టు షాపు నిర్వాహకులకు సరఫరా చేస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులు బాటిల్‌పైన ఉన్న రేటు కంటే అదనంగా రూ.30లు తీసుకుంటున్నారు. బెల్టు షాపులకు మద్యం విక్రయిస్తుండటంతో పాటు ముందస్తుగా ఎక్సైజ్ అధికారులకు సమాచారం వస్తున్నా అటువైపు కన్నెత్తి చూడటం లేదు. బార్ అండ్ రెస్టారెంట్ నుంచి తరలించిన మద్యాన్ని బహిరంగంగానే విక్రయిస్తున్నా పట్టించుకునే వారు లేరు. ఎక్సైజ్ అధికారులు నెలవారి మామూళ్లు అందుకుంటున్నారనే ఆరోపణలు గట్టిగానే వినపడుతున్నాయి. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 150 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన జిల్లా పోలీసులు

- బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్

కొత్తగూడెం క్రైం, మే 14 – ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది బాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేయడం జరిగిందని తెలియజేసారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్



ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము,ఎస్సై సురేష్, ఐటి సెల్ సభ్యులు నవీన్,నరేష్,మహేష్,నరేన్, తదితరులు పాల్గొన్నారు.

# బడితెరిచే నాటికి పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 14 – ప్రభాతవార్త:



పాఠశాల పునః ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పాఠశాలలకు అందించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా పాఠ్యపుస్తక గోడౌన్ పరిశీలించిన ఆయన ఇప్పటికే 70 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలినవి ఈనెల 25 లోపు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయని, చేరుకున్న వెంటనే మండలాలకు అక్కడి నుండి పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు. ఈసారి అన్ని రకాల పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మండల కేంద్రానికి చేరుస్తామని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా మండలాల మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠ్యపుస్తకాలు అందుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు పాఠశాలకు సరఫరా అయ్యే సమయానికి పాఠశాలల్లో అందుబాటులో ఉండి పాఠ్యపుస్తకాలను సంగ్రహించి పాఠశాల పునః ప్రారంభం రోజున ప్రతి విద్యార్థికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ, నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

భద్రాచలం, ప్రభాతవార్త :

విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సూచించారు. బుధవారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ... క్షణికావేశంలో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని, తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్నటువంటి ఖైదీలను విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి ఆరా తీసారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్ పాల్గొన్నారు.




# పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారిన ఇందిరమ్మ ఇళ్లు

**-బిఆర్ యస్ కన్వీనర్ దొడ్డి తాతారావు**

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో గల గ్రామపంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు పేద వారికి గడ్డి ఇల్లు ఉన్న వారికి మాత్రమే మంజూరు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది కాని మండలంలో పేద వారిని వదిలేసి అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబసభ్యులకు అధికార పార్టీ నాయకులకు ఇళ్లు ఉన్న వారికి మంజూరు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు. చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తాటి గుంపు ప్రజల ఆవేదన చెందుతున్నారని, ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక పారదర్శకంగా జరగటం లేదు గ్రామ సభలో అధికారులు ఆర్బాటంగా ఇల్లు లబ్ధిదారులను ప్రకటించారు కాని ఇప్పుడు మండలం మొత్తం 700 మాత్రమే మంజూరు చేశారని, దానిలో కూడా కాంగ్రెస్ పార్టీ వారు తల ఇంత వాటాలు వేసుకొని అనర్హులకు ఇల్లు కేటాయిస్తున్నారని, ఇది ఎవరో చెప్పిన మాటలు కాదని, సాక్షాతూ అధికార పార్టీ మండల నాయకులు బహిరంగంగా పత్రిక ప్రకటన కూడా ఇచ్చారని పేర్కొన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో పేద ప్రజలు గడ్డి గుడిసెలు వారిని వదిలేసి ఇష్టారాజ్యంగా లిస్టు తయారు చేస్తున్నారని, అధికారులు కూడా లిస్టు బయట పెట్టడం లేదని, తక్షణం జిల్లా కలెక్టర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలు పై విచారణ చేసి నిరుపేద మహిళలకు న్యాయం చేయాలి అని బీఆర్ఎస్ పార్టీ తరుపున కోరుతున్నామన్నారు. అధికారులు ఈ విషయంపై స్పందించకపోతే అతిత్వరలో ఇట్టి విషయంపై ఆందోళనకు దిగుతామని తెలిపారు. ఇకపోతే మండలం లో మరో పెద్ద సమస్య మంచినీటి సమస్య గత 10 రోజుల నుండి తాగడానికి నీళ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎండలు తీవ్రంగా ఉన్న మే నెలలో మిషన్ భగీరథ అధికారులు నీరు సరఫరా చేయడం లేదు నీటి సమస్య పై ఇందిరమ్మ ఇళ్ల సమస్య పై కలెక్టర్ స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని, లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమం చేపడతామని తెలియజేశారు.

# కనకమేడల కృషిని కొనియాడిన ఏపీ సీఎం

**భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీని బలమైన పార్టీగా తయారుచేస్తాం**

**-ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు**

సారపాక, ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన ఐటీసీ పీఎస్‌పీడీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపొందిన టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. బుధవారం భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన టీడీపీ నేతలు ఏపీ సీఎం చంద్రబాబు, ప్రముఖ నటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ... నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాచలంకు అనేక అభివృద్ధి చేశామని, ఐటీసీ ఉన్నతిని కాపాడుతూ అనేక సంస్కరణలు చేపట్టడం జరిగిందని, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ ప్రతిష్ట పడిపోకుండా గుర్తింపు సంఘం ఎన్నికల్లో వరుస విజయాలు సాధిస్తున్న కనకమేడల హరిప్రసాద్, టీడీపీ నాయకులను ప్రత్యేకంగా పేరుపేరున అభినందించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్1గా ఉందంటే నాడు బీజం వేసింది టీడీపీ పార్టీనే అని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ తెలంగాణ పార్టీలో బలమైన పార్టీగా తయారవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులపై కమిషనర్ సమీక్ష

**-వర్షాకాలానికి ముందు ప్రాధాన్యత**

ఖమ్మం కార్పొరేషన్ మే 14 ప్రభాత వార్త :

ఖమ్మం నగర పాలక సంస్థ పరిపాలన వ్యవస్థ పౌర అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో, నగరంలోని వివిధ వార్డుల్లో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (గిబిడి) వ్యవస్థ పనులను అధికారులు తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. పరిశీలనలో భాగంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు. అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని సూచించారు. నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త వంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పరిరక్షణే లక్ష్యంగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు రంజిత్ కుమార్ ఉన్నారు.






# గిరిజన నిరుద్యోగులకు శుభవార్త !

**-ఖమ్మం ఆర్ సెట, ఐ.టీ.సీ ప్రథమ్ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణలు**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఖమ్మం ఆర్ సెటి మరియు ఐ.టీ.సీ ప్రథమ్, భద్రాచలం ద్వారా ఒక్కొక్క కోర్స్ కు పది రోజుల నుండి 45 రోజులపాటు ఉచిత నైపుణ్య శిక్షణలు కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి నుండి ఆ పైన కోర్సులు చదివి ఉండాలని, 30 రోజుల శిక్షణ ఉంటుందని, ఐటిసి ప్రథమ్ భద్రాచలం నందు శిక్షణ ఉంటుందని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణకు 10వ తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ఐటిసి ప్రథమ్ బూర్గంపాడు నందు శిక్షణ ఉంటుందని, టైలరింగ్ శిక్షణకు పదో తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 31 రోజులు శిక్షణ ఉంటుందని, పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కొరకు ఏడవ తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, పది రోజులపాటు శిక్షణ ఉంటుందని, జ్యూట్ బ్యాగ్స్ మేకింగ్ శిక్షణకు పదో తరగతి లేదా ఆపైన కోర్సులు చదివి ఉండాలని, 13 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, వై టి సి భద్రాచలం మరియు వైటీసీ ఖమ్మంలో శిక్షణ ఉంటుందని ఆయన అన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించబడునని, ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్, రేషన్ కార్డు/ఉపాధి హామీ బుక్కు, బ్యాంకు పాస్ బుక్ మరియు రెండు ఫోటోలతో ఈ నెల 21వ తేదీ నాడు ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన తెలుపుతూ, పూర్తి సమాచారం కొరకు 630 2608905, 8143840906 ఫోన్ నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# కేసులు పెట్టిన, ఒత్తిళ్ళకు గురి చేసిన ప్రజల పక్షానే సీపీయం

సారపాక, ప్రభాతవార్త :




కేసులు పెట్టిన, ఒత్తిళ్లకు గురి చేసిన సీపీయం పార్టీ ప్రజల పక్షానే పోరాడుతుందని సీపీ యం బూర్గంపహాడ్ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు అన్నారు. 2017లో అధిక విద్యుత్ చార్జీలతో ప్రజల పైన భారాలు మోపొద్దని పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 2017లో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేయగా, ఆనాడు సిపిఎం పార్టీ నాయకులు పై కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టారని, ఈ తరుణంలో బుధవారం భద్రాచలం కోర్టు కేసు కొట్టేయడం జరిగిందని అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన ప్రజల తరపున నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని ప్రజల తరపున ఉంటుందని, ప్రజలకి అండగా ఉంటామని తెలిపారు. ఈ కేసులో ఉన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే అబిదా, కనకం వెంకటేశ్వర్లు,ఎస్కే హుస్సేన్, బత్తుల గోపాలరావు, మల్లి కృష్ణ, తదితరులు ఉన్నారు.

# చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టాం

## - గస్తీ పటిష్టం చేశాం

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :

మణుగూరు సబ్‌డివిజన్‌లో చోరీల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు, ఇటీవలజరిగిన చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టామని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఎక్కువగా చోరీలు చోటుచేసుకునే అవకాశముంన్నందున గ్రామాల్లో గస్తీ పటిష్టంచేశామన్నారు. ప్రజలు కూడా అలర్ట్‌గా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. జైలు నుంచి బయటికి వచ్చిన దొంగలపై కూడా నిఘా పెట్టామన్నారు. మణుగూరు ఏరియా పీవీకాలనీలో భద్రత పెంపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల పీవీకాలనీలో జరిగిన చోరీలకు పాల్పడినవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎవరైనా ఇండ్లకు తాళంవేసి దూరప్రాంతాలకు వెలితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసు సిబ్బంది ఆప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు గస్తీ ఉంటుందన్నారు. ప్రజలు సహకరిస్తేనే నేరాలు తగ్గుతాయని, మణుగూరు సబ్‌డివిజన్‌లో సీసీకెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏడూళ్లబయ్యారం, మణుగూరు ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, మణుగూరు, అశ్వాపురం ఐస్సైలు మేడ ప్రసాద్, మధుప్రసాద్‌లు పాల్గొన్నారు.




# చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## - మణుగూరు ఏరియా జీఎంకు కార్మికసంఘాల నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏరియా కార్మికసంఘాల నాయకులు బుధవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 12న మణుగూరు ఏరియా పీవీకాలనీలోని 7క్వార్టర్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారని, కొన్నిచోట్ల కార్ల తాళాలు కూడా ఎత్తుకెళ్లారని ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లారు. వరుసగా 7క్వార్టర్లలో దొంగలు చోరీకి పాల్పడడంతో కాలనీవాసులు భయంతో వణికిపోతున్నారని, ప్రతిరోజు కాలనీల్లో పోలీసు, సింగరేణి సెక్యూరిటీ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఎస్టీపీ ప్లాంటు, భద్రాద్రిస్టేడియం వెనుకగల అటవీప్రాంతం, కూనవరం వాటర్‌ట్యాంక్, కూలగొట్టిన క్వార్టర్లు, ఇతర నిర్మానుష ప్రదేశాల్లో గంజాయి సేవించేవారు, అమ్మేవారు, ఇతరాత్రా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై గతంలో మాదిరిగా పోలీసులు, సింగరేణి సంస్థ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్మికసంఘాల నాయకులు ఎంవీ.రామనర్సయ్య, వల్లూరి వెంకటరత్నం, కొడిపల్లి శ్రీలత, కళ్యాణం రవికుమార్, ఎస్డీ నాసర్‌పాషా, ఆంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మానవహక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ బుర్ర రాములు ఆశయాలను కొనసాగిద్దాం

## వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్

*మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బుర్ర రాములు 14వ యాది సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి ఘనంగా పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తీగల జీవన్ మాట్లాడుతూ బుర్ర రాములు సార్ తన జీవితాన్ని మానవ, పౌర హక్కుల కోసం త్యాగం చేశాడని గుర్తు చేశారు. తను బ్రతికున్నంత కాలం ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి ప్రజలకు రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులు పొందేలా పోరాటం చేశారన్నారు. అలాంటి బుర్ర రాములు ఈరోజు మన మధ్య లేకపోవడం పౌరహక్కులకు పెద్ద లోటుగా ఆయన తెలిపారు. టిపిటిఎఫ్ నాయకులు బైరి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాములు పాత్ర చాలా కీలకమైనదని, రాములు బ్రతి కున్నంత కాలం తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యపరచాడు అని గుర్తు చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ బుర్ర రాములు ఆశయంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాటం చేయడం ఆయనకు మనం ఇచ్చే నివాళిగా తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు మాట్లాడుతూ బుర్ర రాములు ఆశయాలను ఈ తరం విద్యార్థులు కొనసాగించాలని, విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశాడు. ఆదివాసుల పైన జరుగుతున్న దాడులను తక్షణం ప్రభుత్వం ఆపి శాంతి చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాడు.నేటితరం విద్యార్థులు బుర్ర రాముడు స్ఫూర్తితో ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను, మానవీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్, కేయూ పరిశోధక విద్యార్థి మాదాసి రమేష్, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, జిల్లా నాయకులు ముషారఫ్, గణేష్, నాని, శంకర్, శేఖర్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వద్దు

## సిఐటియు ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ముట్టడి

## భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

*మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హన్మకొండ జిల్లాలో హనుమకొండ, కాజీపేట, హసన్‌పర్తి, ధర్మసాగర్ మండలాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ఫౌండేషన్ కు ఇచ్చే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో హనుమకొండ డిఈవో ఆఫీసు ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అధికారుల మొండి వైఖరి నశించాలి, భోజన కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ముట్టడి కార్యక్రమాన్ని తెలుసుకున్న సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి పోలీసులతో వచ్చి ధర్నా విరమించాలని పదేపదే సిఐటియు నాయకులను హెచ్చరించారు, సమస్యను పరిష్కరించాలని జాయింట్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని పోలీసులతో చర్చలు చేయడం జరిగింది. అనంతరం రేపు డీఈవో తో చర్చలు జరుగుతాయని ఫోన్లో మాట్లాడి తెలుపగా ముట్టడిని విరమించారు.. ఈ కార్యక్రమానికి నిడిగొండ రజిత అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, హన్మకొండ జిల్లా సిఐటియు కార్యదర్శి రాగుల రమేష్ లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా పొదుపు సంఘాల సభ్యుల నుండి ఎన్నికైన నిర్వాహకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ నిర్వహిస్తున్నారని, వీరికి ప్రభుత్వం పని భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాల్సింది పోయి పథకాన్ని ఇప్పుడు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పి కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్ర వంటి ఫౌండేషన్స్ కు ఇవ్వటం ద్వారా పర్యవేక్షణ నాణ్యత లోపాలతో పలు రాష్ట్రాలలో ఇప్పటికే విమర్శల పాలు అయిందన్నారు. హనుమకొండ జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు సప్లై చేసే ఆహారంలో కూడా సరిగా నాణ్యత లేదని పిల్లలు తల్లిదండ్రుల ద్వారా ఇప్పటికే ఆ సంస్థ విమర్శలు ఎదుర్కొంటుందని తెలిపారు. హన్మకొండ జిల్లాలో డీఈవో వాసంతి గారు వెంటనే కార్మికులకు మరియు విద్యార్థులకు నష్టం చేకూర్చే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని పథక నిర్వాహకులకు భరోసా కల్పించాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో కె.సక్కుబాయి, పి.సమ్మక్క, పర్వీన్,పి. పద్మ, సంధ్య, లక్ష్మి మ, రాధిక, విజయ, వసుంధర, రాణి, తస్లీమ్, షమీం, సరిత, కళ, శైలజ, నిర్మల, భద్ర, సుభద్ర, భాగ్యలత, రాజేశ్వరి




# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :



శాంతియుతంగా, ఐకమత్యంగా పండుగలు జరుపుకోవాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో బక్రీద్ పండుగ నేపథ్యంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ముస్లిం, హిందూ పెద్దలు, పలుపార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐక్యత, సోదరభావంతో ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే పోలీసులను సంప్రదించాలన్నారు. చట్టబద్ధంగా గోవులను తరలిస్తే సమస్య ఉండదని, గోవులను రవాణా జరిపితే యువత సొంత నిర్ణయాలు తీసుకోకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అన్నివేళలా పనిచేయడానికి పోలీసుశాఖ ఉందని, ప్రజలే సంఘటనా స్థలానికి వెళ్లి అడ్డుకోవద్దని అన్నారు. ఈ సమావేశంలో ఏడూళ్లబయ్యారం, మణుగూరు ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, మణుగూరు, అశ్వాపురం ఐస్సైలు మేడ ప్రసాద్, మధుప్రసాద్‌లు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం

- ఆడపిల్లలు జన్మించటం అదృష్టంగా భావించాలి
- మగ పిల్లలతో సమానంగా పెంచాలి
- మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేప ల్లిలో పండుగ వాతావరణంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం ను బుధవారం ని ర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖా న్ ఆదేశాల మేరకు ఘనంగా మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన షేక్ ఆలీఫ్, ఆరిష్మా దంపతులకు శాలు వా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాక ర్, ఎంపీడీవో జి.రవీందర్, సిడిపివో నార పరాజు దయామణి, కామేపల్లి సర్కిల్ సూ పర్వైజర్ పారుపల్లి లక్ష్మి సత్కరించారు. స్వీట్ బాక్స్, ప్రశంస పత్రం అందజేశారు. జన్మించిన ఆడబిడ్డలకు దుస్తులను సై తం అందజేశారు. ఆడపిల్లలను ప్రతి త ల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా పెంచాలని, వారికి సమాన హక్కులు క ల్పించాలని కోరారు. ఆడపిల్లలను పుట్ట ని ద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్నారు. సమాజంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షే మానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.ప్రభా కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసిం హ, అంగన్వాడీ టీచర్లు డి.వసంత, ఎస్. సత్యవతి, ఏ.నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



మధిర మే 14 ప్రభాతవార్త :

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు నాయకులు అందజేశారు. మధిర, నిదానపురం, రొంపిమల, సిద్ధినేని గూడెం, వంగవీడు, జిలుగుమాడు, దెందుకూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.6 లక్షల విలువగల చెక్కులను మండల అధ్యక్షుడు ..సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా చేతులు మీదుగా పంపిణీ చేశారు.

## సార్వత్రిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:



ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాపితంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఎల్లన్న భవనంలో సమ్మె కోసం ముద్రించిన ప్రత్యేక పోస్టులను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులకు అనకూలంగా ఉండే చట్టాలను సవరించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులకు 8 గంటల పని లేకుండా సమ్మె హక్కు లేకుండా చూస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని అన్నారు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ అప్రెంటిస్ థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి సంఘటిత సన్నిధి కార్మికులందరికీ కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి విశిశీ గిశిశీ రద్దు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి స్కీం వర్కర్స్ కి కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గ్రేట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి సంవత్సరానికి ..200 రోజులు పని కల్పించి రోజుకి 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రాష్ట్ర సంఘాలు ఈనెల 20న మోదీ ప్రభుత్వా ప్రజా కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత అసంఘటితంగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు కునూరు వీరన్న వేముల గురునాథం కొత్తపల్లి రఘు పెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతీ నుండి మునగ ప్లాంటేషన్ కొరకు ప్రతిపాదనలు పంపించండి

- అర్హులైన వారి నుండి ఇంకుడు గుంటలు, మరుగుదొడ్ల నిర్మాణం కొరకు దరఖాస్తులను స్వీకరించండి
- అర్హులైన రైతులకు ఈజిఎస్ కింద పశువుల కొట్టాలు
- కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త :



డిఆర్డిఏ పిడి ఆదేశాల మేరకు హార్టికల్చర్ లో భా గంగా మునగ ప్లాంటేషన్, మామిడి, ని మ్మ, డ్రాగన్ ఫ్రూట్స్ కొరకు ప్రతి గ్రామపంచా యతీలో 2 లేదా 3 ఎకరాలు, శానిటేషన్ లో భాగంగా 1020 ఇంకుడు గుంటల ని ర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించా లని కామేపల్లి ఎంపీడీవో జి.రవీందర్ బు ధవారం కోరారు. అదే విధంగా పశువుల కొట్టాలు 510, స్వచ్ఛ భారత్ మిషన్ ( ఎస్ బి ఎం ) కింద మరుగుదొడ్ల నిర్మించు కునేందుకు 15 వివరాలను పంచాయితీ కార్యదర్శులు మండల ప్రజా పరిషత్ కా ర్యాలయం లో సమర్పించాలని ఆయన కోరారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..

- గ్రామాలకు తరలండిలో పిడిఎస్‌యు నేత మహేష్..

ఇల్లందు, మే 14, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని పి డి ఎస్ యు జాతీయ నాయకులు పి.మహేష్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యు ఆధ్వర్యంలో గ్రామాలకు తరలండి కార్యక్రమం మండలంలోని రొంపేడులో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా అర్హులైన పేదలకు ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. 4,000 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రజలను మోసం చేశారని, విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ అడ్రస్ లేదన్నారు. దీంతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని కోరారు. ఆదివాసి, గిరిజనులకు పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నదని ఘాటుగా విమర్శించారు. దేశంలో బిజెపి కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాదు నుండి వచ్చిన బృందం ఏజెన్సీలోని ప్రజల జీవనస్థితిగతులను అధ్యయనం చేసి, వారిని చైతన్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద నవీన్, కే. శ్రీనివాస్, మస్తాన్, రాజేష్, ఆసిఫ్, గౌతమ్, శ్యామ్, భరత్ తదితరులున్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడిగా బాలకృష్ణ

ఇల్లందు టౌన్, మే 14, ప్రభాతవార్త:



ఇల్లందు టిడిపి అధ్యక్షుడుగా పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు బాలకృష్ణ, కార్యదర్శిగా దేశవత్ శ్రీహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు ఇమామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీకి, రాష్ట్ర నాయకులు ఇమామ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి గోపాలకృష్ణ, తివారి శ్యామ్, అయ్యోరు నాగరాజు తదితరులు ఉన్నారు.

## వివిధ రంగాలలో విద్యార్థులకు శిక్షణ



దమ్మపేట రూరల్, మే 14 ప్రభాతవార్త :

వేసవి సెలవులలో విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందని ఎంఈఓ కే. లక్ష్మీ అన్నారు. బుధవారం పట్వారి గూడెం పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఎంఈఓ లక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమక్షంలో మే 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆట,పాటలతో కంప్యూటర్, వ్యాయామం,విద్య డ్రాయింగ్, పేపర్ తో బొమ్మల తయారీ, కుట్లు, అల్లికలు, సైన్స్ ఎక్స్పరిమెంట్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి వివిధ రంగాలతో పాటు మాల్గుడి కథలు చూపించడం జరుగుతుందని ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



## విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సోయం



దమ్మపేట రూరల్, మే 14 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలం పాత జిన్నెల్ గూడెం గ్రామంలో శ్రీ నాభిశిల, గ్రామదేవత, ముత్యాలమ్మ, పోతురాజు, శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ:10,116లు అందించారు. కార్యక్రమంలో సోయం నరసింహారావు కిసరి, మీడియం గోపాలరావు, రాజు, బాలకృష్ణ, సురేష్ ,రాము, బాబురావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు కెజిబివి పాఠశాలల పిఇటిల వినతి

దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:



కెజిబివి పాఠశాలలో పనిచేసే పిఇటి ఉపాధ్యాయులు వేతన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారెను పిఇటిలు కలుసుకొని మాట్లాడుతూ ఉపాధ్యాయులతోట పోల్చితే తక్కువ వేతనం అందుకుంటున్న నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించి వేతనాల పెంపుకు కృషిచేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఉన్నతస్థాయి యంత్రాంగం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు.

## ఘనంగా సిపిఐ నాయకులు తిర్నాటి సత్యనారాయణ వర్ధంతి

అశ్వారావుపేట రూరల్, మే 14 ప్రభాతవార్త:



సిపిఐ సీనియర్ నాయకులు, ఏఐటియుసి మాజీ జిల్లా నాయకులు తిర్నాతి సత్యనారాయణ వర్ధంతిని బుధవారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానికంగా గల తీర్నాతి సత్యనారాయణ స్థూపం వద్ద సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం సిపిఐ జెండాను ఆవిష్కరించగా సిపిఐ ఎపి నాయకులు ఎండి మునీర్ తిర్నాటి ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ: కామ్రేడ్ తిర్నాతి సత్యనారాయణ ఎంతోకాలంగా సిపిఐ పార్టీ కోసం కష్టపడి పనిచేశారని, ఎన్నో ఉద్యమాలలో ప్రజలతో మమేకమై, ప్రజల కోసం పాటుపడ్డాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అశ్వారావుపేట మండలంలో సిపిఐ పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన స్పూర్తితో ముందు తరాల వారు పార్టీని ముందుకు నడిపించాలని, అటువంటి నాయకులు ఎంతోమంది తయారు అవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గన్నెన రామకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, కారం దారయ్య, నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, బలరాం,మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు మొదటి సంవత్సరం ప్రవేశాలకు కౌన్సిలింగ్

దమ్మపేట రూరల్, మే 14 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అంకంపాలెం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల మొదటి సంవత్సరం ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. పుల్లమ్మ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరానికి సీట్లు భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ బాలికలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో 16వ తేదీ 9 గంటలకు కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని బాలికలు పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. వివరాల కొరకు 949095 7285, 9550578274 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# అశ్వారావుపేట వార్త

## ముష్టిబండలో కామ్రేడ్ ఇస్తరయ్య 12వ వర్ధంతి




దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో కామ్రేడ్ కొలికపోగు ఇస్తరయ్య 12వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కొలికపోగు వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముష్టిబండ గ్రామంలో పార్టీ ఎదుగుదలకు అనునిత్యం పాటుపడిన వ్యక్తి ఇస్తరయ్య అని తను నమ్మిన సిద్ధాంతం కోసం నిరుపేదరికంలో ఉండి కూడా రైతాంగం కూలీలు కష్టజీవుల కోసం పరితపించిన వ్యక్తిగా ఆయన సేవలు మరువలేవని అన్నారు. పాలకులు ఎందరు మారిన ప్రజలు ఎదుర్కొంటున్న రోజువారి దైనందిన సమస్యలు పరిష్కారం వారి వల్ల కావడం లేదని మార్క్సిజం లేని నిజం లోనే ప్రజా సమస్యలు పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఎర్రజెండా ఎదుగుదలకు రైతాంగం కార్మికులు వ్యవసాయ కూలీలు మహిళలు అంతా ప్రోత్సహించాలని సిపిఎం నిర్వహించే ప్రజా ఉద్యమాలకు అండదండలు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికపోగు శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, జగన్నాద శ్రీను, లక్ష్మణ, రామ్ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జారెకు

### - ధన్యవాదాలు తెలిపిన మొద్దులగూడెం వాసులు



దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:

మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఇందిరాచెరువు బాట కార్యక్రమంలో భాగంగా ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని సాగునీటి వనరుల అభివృద్ధి కార్యక్రమంలో గత నెలలో మొద్దులగూడెం పంచాయతీ లో గల పెద్ద చెరువు, చింతల చెరువు అలుగుల పుడికతీత పనులకు శంకుస్థాపన చేసి అలుగులను బాగు చేపించినదుకు మొద్దులగూడెం గ్రామ ప్రజలు, ఆ చెరువుల క్రింద సాగు చేసుకునే రైతుల తరుపున అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువుల మరమ్మతులు చాలా ముఖ్యమైనవని, సరైన నిర్వహణ లేకపోతే అవి క్షీణించిపోతాయి, కాలక్రమేణా చెరువుల్లో పేరుకుపోయిన మట్టి, ఒండ్రు, ఇతర వ్యర్థాలను తొలగించడం పూడికతీత ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇది నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుందని, గట్ల మరమ్మత్తు చెరువు గట్లు బలహీనపడటం, లేదా కోతకు గురైనప్పుడు వాటిని సరిచేయడం, బలోపేతం చేయడం సంతోషకరమైన విషయమన్నారు. తూములు, కాలువల మరమ్మత్తు నీటిని విడుదల చేయడానికి, సరఫరా చేయడానికి ఉపయోగించే తూములు, కాలువలు పాడైతే వాటిని బాగు చేయడం, మరమ్మతులు చేయటం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, శ్రీ ఏకులపోతమ్మ తల్లి గుడి చైర్మన్ దొడ్డ నరేష్, బొంతు రాజశేఖర్, గణపా రాము, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 46 కోట్లకు పైగా రైతుల రుణమాఫీ

- మాదారంలో విద్యుత్ సబ్స్టేషన్కు ఏర్పాట్లు
- డ్వాక్రా గ్రూప్ మహిళలకు ప్రభుత్వం చేయూత
- ఎమ్మెల్యే సమక్షంలో మండల అధికారుల సమీక్ష



**కారేపల్లి మే 14 ప్రభాతవార్త :**

సింగరేణి మండలంలో రైతులకు 46 కోట్లకు పైగా రుణమాఫీ వర్తించిందని లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి మాదారంలో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాట్లకు సన్నాహాలు జరుగుతున్నాయని డ్వాక్రా గ్రూప్ మహిళలకు ప్రభుత్వం అందించే చేయూతను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వివిధ శాఖల మండల అధికారులు తెలిపారు. కొత్త తండా గ్రామంలో బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన మండల వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోసింగరేణి మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ బట్టు అశోక్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి మండలం లో 5249 మంది రైతులకు గాను 46 కోట్ల 18 లక్షల 92,879 రూపాయలు రుణమాఫీ జరిగిందని అన్నారు. అలాగే మాదారం పరిధిలో 359 మందికి మూడు కోట్ల 29 లక్షల 58వేల 29 రూపాయలు రుణమాఫీ జరిగిందని, 259 మంది రైతులకు సింగరేణి మండలం లో సుమారు మూడు లక్షల వరకు బోనస్ డబ్బులు రావడం జరిగిందని అన్నారు.కారేపల్లి సెక్టార్ కరెంట్ ఏఈ వేంరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..కారేపల్లి ప్రాంతం విద్యుత్ సబ్స్టేషన్కు దూరంగా ఉండటంతో లో ఓల్టేజి సమస్యలు ఉన్నాయని,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎక్కడైతే సబ్ స్టేషన్ అవసరం ఉంటుందో మాదారం కొత్త తండా తదితర ఏరియా నుండి ప్రపోజల్స్ పంపించామన్నారు.ముఖ్యంగా గాలి వానల బీభత్వానికి రాత్రి సమయంలో కరెంటు తీగలు పడిన పరిసరాల్లోకి ఎవరు వెళ్లవద్దని,పాడి పశువులను సైతం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.పొలాల్లో కానీ ఇతరత్ర రోడ్లపై విద్యుత్ స్తంభాలు విరిగిపడిన తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన చాలా ఉన్నాయని దీనిపై ప్రజలు దృష్టి సారించాలని అన్నారు.సింగరేణి మండలానికి 9 లక్షల వ్యయంతో కొన్న విద్యుత్ స్తంభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మిగతా పనులకు ఎస్టిమేషన్ ప్రపోజల్స్ పంపామని వర్క్ ఆర్డర్ రాగానే పనులు చేపడుతామని అన్నారు. అనంతరం సింగరేణి మండలం మహిళా సమైక్య ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గడిచిన 24 25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి మండలంలో 1254 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని ఈ సంఘాలను కలుపుతూ 76 గ్రామ సమైక్యలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ గ్రామ సమైక్యలో చిన్నచిన్న గ్రూపులో ఏర్పాటు చేశారన్నారు.50 గ్రామ సమైక్యలు ప్రభుత్వం నుండి గౌరవ వేతనం పొదుతున్నారని మిగిలిన 16 సమైక్యలు గౌరవ వేతనం పొందటం కంటే ఇంటర్నల్ గా పొదుపుతో పాటు అప్పు సక్రమంగా కట్టుకోవాలని,అదేవిధంగా జరిమాణాలు సభ్యత్వ రుసుములు ఎవరైతే సక్రమంగా కడతారో వారందరికీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఇన్సూరెన్స్ లబ్ధి చేకూరుతుందని అన్నారు. చనిపోయిన సంఘ సభ్యులకు 10 లక్షల రూపాయలు వర్తిస్తుందని అన్నారు. మండలంలో 14 మంది మృతిచెందగా ఆరుగురు యాక్సిడెంట్ తో మృతి చెందారన్నారు.వీరికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి భీమా పొందుతారు అన్నారు. దీనితోపాటు గతంలో తీసుకున్న బ్యాంకు అప్పు కూడా మాఫీ అవుతుందని అన్నారు.ఎవరైనా సరే నాటు కోళ్ల పెంచుకోవాలనుకునేవారు సోనాలి అసలీ రకానికి చెందిన కోళ్లను పెంచుకొనుటకు గాను బ్యాంకు ద్వార అప్పుగా ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ డిఈ సాయిరాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అవసరాల అభిప్రాయాల మేరకు ఇందిరమ్మ గృహ నిర్మాణంలో ఒక ప్రత్యేకమైన సౌలభ్యాన్ని తీసుకువచ్చారని అన్నారు. 400 చదరపు ఫీట్ల నుండి 600 చదరపు ఫీట్ల వరకు ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టుకోవచ్చుని అన్నారు.అప్పులు చేసి అదనపు గదుల సౌకర్యం నిర్మించుకొని ఇబ్బందులు పడుద్దని తెలుపుతూ.. ఎవరికైతే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడ్డాయో వారు త్వరితగతన నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు.

# ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా!

- నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ధ్యేయం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు
- ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం
- వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్



**కారేపల్లి మే 14 ప్రభాతవార్త :**

గత 20 సంవత్సరాలుగా రాజకీయాల్లోనే ఉన్నానని నియోజకవర్గ ప్రజలు అభిమానంతో తనను ఎమ్మెల్యేగా గెలిపించారని నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం కొత్త తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పరిశీలనతోపాటు కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 63 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త తండాకు చెందిన ధారావత్ వినోద్ నాయక్ అభ్యర్థన మేరకు పైలట్ ప్రాజెక్టుగా కొత్త తండా గ్రామాన్ని ఎంపిక చేసామన్నారు. దీని కనుగుణంగా అర్హులైన 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా ఇతర పథకాలను పూర్తిగా అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలో ఏడుగురు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టగా మిగతా ఆరుగురు లబ్ధిదారులు ప్రారంభించలేదన్నారు. ఆ కుటుంబాలకు డ్వాక్రా గ్రూపు ద్వారా ఆర్థిక సహాయం అందేలా ఏపీఎం చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్టు తెలిపారు. సింగరేణి మండలానికి 700కు పైగా వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపడతారన్నారు. దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల మంజూరు చేస్తారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అరవై వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలకు పైగా రుణమాఫీ వర్తించినట్లు తెలిపారు. మాదారం గ్రామపంచాయతీలో 937 మంది రైతులకు కోటి 30 లక్షల 29 వేల రూపాయలు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో 15 వేల రూపాయలు ప్రతి రైతుకు అదనంగా ఆదాయం సమకూరిందన్నారు. రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేయడంతో ప్రతి ఒక్కరూ బియ్యాన్ని వినియోగిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు ఉచిత బస్ సర్వీస్ ద్వారా ప్రతినెల ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు చెల్లిస్తుందన్నారు అదేవిధంగా ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందించడంతో 350 కోట్ల రూపాయలు నెలవారి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. పోడు భూముల్లో సాగుదారులకు 5వేలకు పైగా బోర్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ డి ఈ సాయిరాం రెడ్డి విద్యుత్ ఏఈ సుధాకర్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నరేందర్ రావు ఏపీ ఎం పి వెంకటేశ్వర్లు జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రాయల శేషగిరిరావు కాంస్య విగ్రహానికి మాజీ ఎంపి నామ నివాళులు

**తల్లాడ, మే 14, ప్రభాతవార్త**



దివంగత డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు కాంస్య విగ్రహానికి మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు నివాళులర్పించారు. బుధవారం మిట్టపల్లిలో రాయల కాంస్య విగ్రహం కేటీఆర్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నామా తనకు శేషగిరిరావుతో ఉన్న సంబంధాలను గుర్తు చేశారు. శేషగిరిరావు 50 ఏళ్ళ నుండి రాజకీయాల్లో నిమఘ్నమయ్యారని, డిసిఎంఎస్ చైర్మన్గా రైతాంగం కోసం విశేషమైన కృషి జరిపారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్ది సేపు మాట్లాడారు. ఆయన రావాల్సిన పదవులు రాలేదని ఏనాడూ నిరుత్సాహానికి గురి కాలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


# నేడు సన్నాహక సమావేశం

**తల్లాడ, మే 14, ప్రభాతవార్త**

ఈ నెల 20వ తేదీన బిజేపియేతర అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం నేడు ఉదయం గం. 9.00లకు తల్లాడ సిపిఎం కార్యాలయంలో సన్నాహక సమావేశం జరగనుందని అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో బిజేపియేతర రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం, వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- రైతులు హాజరై విజయవంతం చేయాలి
- రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పాత లింగాల రైతు వేదికలో గురువారం ఉదయం 9 గంటలకు అన్న దాతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవే త్తలు పై అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు.అదే విధంగా తక్కువ యూ రియా వాడి రైతులు సాగు ఖర్చును త గ్గించాలని,అవసరం మేరకు రసాయనా లను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.రసీదులను భద్రపరు చుకోవాలని,కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని,సాగు నీటిని ఆదా చేసి భావి తరాలకు అందించాలని కోరారు.పంట మార్పిడి పాటించి సుస్థిరాదాయాన్ని పొం దాలని, చెట్లను పెంచి రైతులు పర్యావర ణాన్ని కాపాడాలని కోరారు.రైతులు, రైతు ప్రతినిధులు,వ్యవసాయ అధికారులు, ప్ర జా ప్రతినిధులు,మండల అధికారులు విరివిగా పాల్గొని ఈ అవగాహన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని గోపాల్ రెడ్డి కోరారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

సత్తుపల్లి మే 14 (ప్రభాతవార్త :





సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన శుభ కార్యక్రమాలు దేవాలయ కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు బుధవారం హాజరయ్యారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో ఏం చేసియున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడిలో హాజరై ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకర్లపల్లి గ్రామంలోని పొదిలి వెంకటేశ్వరావు చంద్రావతి దంపతుల కుమార్తెకు వివాహం కావడంతో నూతన దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు ఆశీర్వదించారు. అదే విధంగా పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన తడికిమళ్ళ అర్జున్ రావు, రూతు, కుమార్తె శాన్వి,కుమారుడు సుశాంత్, లా నూతన వస్త్ర అలంకరణ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు. అదేవిధంగా కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిమి హేమంత్ బెంగళూరులో ఉద్యోగం చేస్తూ అక్కడ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన స్వగృహానికి వెళ్లి హేమంత్ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట కాకర్ల పెళ్లి మాజీ ఎంపీటీసీ చల్లారి వెంకటేశ్వరరావు కంచర్ల రమేష్ పువ్వాళ్ళ ఉమా పొదిలి మారేశ్వర రావు తమ్మిశెట్టి గణేశు పట్టణ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు పార్టీ ప్రముఖులు పింగళి శామ్యూల్ కమల్ పాషా,గఫార్, ఎస్సిసి అధ్యక్షులు అలవాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**- చింతనిప్పు సత్యం కుటుంబ సభ్యులకు నామ ఆత్మీయ పలకరింపు**

పెనుబల్లి, మే 14 (ప్రభాతవార్త :



పెనుబల్లి మండలం, కొత్త కారాయిగూడెం గ్రామ వాస్తవ్యులు నరుకుళ్ళ సత్యనారాయణ కుమారుడు శ్రీనాథ్ వివాహం వర్షిత తో ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నామ వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చింతనిప్పు సత్యం కోడలు ప్రమీల ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాద్ రావు, కారాయిగూడెం సొసైటీ చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, షేక్ గౌస్, బెల్లంకొండ చలపతిరావు, షేక్ సుభాన్, చీకటి మోహన్ రావు, దొడ్డపనేని రవి, లగడపాటి శ్రీనివాసరావు, రాచబంటి నరసింహారావు, చింతనిప్పు శ్రీనివాసరావు, చింతనిప్పు రవికుమార్, తన్నీరు కృష్ణ, దొడ్డపనేని ప్రసాద్, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, పాల్వంచ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీతో కిటకిటలాడుతున్న వ్యవసాయ విస్తరణ అధికారుల కార్యాలయాలు



కల్లూరు, మే 14, (ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు) రాబోయే కేంద్ర ప్రభుత్వ పథకాల అన్నింటికీ.. మనిషికి ఆధార్ ఎలానో.. ఫార్మర్ రిజిస్ట్రీ అలానే అంటూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రేజిస్టర్ ని కల్లూరు వ్యవసాయ విస్తరణ అధికారిని దీపిక దగ్గరుండి, త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. దీంతో వ్యవసాయ విస్తరణ అధికారుల కార్యాలయాలు ఫార్మర్ రిజిస్ట్రీ తో కిటకిటలాడుతున్నాయి.

## పాఠశాలలకు చేరిన నోట్ బుక్స్




కల్లూరు, మే 14, (ప్రభాతవార్త:

కల్లూరు మండలం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు నోట్ బుక్స్ చేరాయి. విద్యార్థులకు నోటు బుక్స్ పాఠశాల వద్దకు ప్రభుత్వ వాహనంతో మండల సిఆర్పి ల ద్వారా అందజేసారు.. కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కొడిశాన విజయ్ కుమార్ నోట్ బుక్స్ ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్పిలు పాల్గొన్నారు.






## పంటలు మార్పిడి విధానం పాటించండి...

**- ప్రతి ఏటా భూసార పరీక్షలులో చేయించండి..**

**- రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో అసోసియేషన్ డీన్ డాక్టరు హేమంత్ కుమార్**

సత్తుపల్లి మే 14 (ప్రభాతవార్త :



రైతులు భూముల్లో ప్రతి సంవత్సరం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, దీనికి తోడు భూసార పరీక్షలు కూడా చేయించుకోవాలని అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టరు జె హేమంత్ కుమార్ రైతులకు సూచించారు. సత్తుపల్లి మండలం గంగారం రైతువేదికలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు హేమంత్ కుమార్ హాజరైమాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానం వల్ల, భూసార పరీక్షల వల్ల భూమిలో తగిన బలం ఉండటమే కాకుండా ఏ భూమిలో ఏ పంట వేయాల లనేది కూడా ఈ పరీక్షలు వల్ల కూడా తెలిపోతుందని తద్వారా రైతుకి ఖర్చు తక్కువతో పాటు అధిక దిగుబడులు లాభాలు కూడా పొందే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ఈ మంచి కార్యక్రమం చేపట్టటం వల్ల రైతులకు శాస్త్రవేత్తలు మరింత చేరువులో ఉంటారని గంగారం సొసైటీ చైర్మన్ మందుపాటి వెంకటరెడ్డి అన్నారు. భూసార పరీక్షలకు మట్టి నమూనా ఏ విధంగా సేకరించాలి ఏ పోషకాలను పంటలకు ఏ మోతాదులో ఏ విధంగా వాడాలి అనే విషయాల గురించి కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాంప్రసాద్ రైతులకు వివరించారు. రైతులు విత్తనాలు రసాయన ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని ఏవో శ్రీనివాసరావు వివరించారు. పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను మరియు ఉద్యానవన పంటలు సాగులో పాటించాల్సిన మెలుకువలు పంట అవశేషాలు తదితర వాటి యొక్క వివరాలు గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రసాద్, ఉద్యానవన అధికారిని శ్రావణి రైతులకు వివరించారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమకు రైతులతో విడదీయరాని అనుబంధం ఉందని ప్రత్యామ్నాయ రంగాల వైపు రైతులు దృష్టి కేంద్రీకరిస్తే అధిక లాభాలు పొందవచ్చని వేసవి లో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పశు వైద్యాధికారి డాక్టర్ శశిదీప్ వివరించారు. పంట మార్పిడి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు లాభాలు తదితర వాటి గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వాసంతి ఆయిల్ ఫామ్ ప్రతినిధులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు సోదరులు హాజరైన వారిలో ఉన్నారు.

## బాధితుడికి చెక్కు అందజేత



పెనుబల్లి, మే 14 (ప్రభాతవార్త :

పెనుబల్లి మండలం వి.యం.బంజర్ గ్రామ పంచాయతీ పరిధిలో సీతారామపురం గ్రామానికి చెందిన శదరాసుపల్లి అంకమారావు కి చెందిన గేదె 2 సంవత్సరాల క్రితం కరెంటు షాక్ కొట్టి మృతిచెందింది. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో కరెంట్ డిపార్ట్మెంట్ బుధవారం రూ. 40 వేల చెక్కును వి.యం.బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య, భూక్య ప్రసాద్, వంగా వెంకటేశ్వరరావు, వంగ నిరంజన్ గౌడ్ లు కలిసి అంకమరావుకు బుధవారం అందజేశారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

## -వందేళ్ళ చరిత్ర కల్గిన పార్టీ సిపిఐ

## -సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్తః**



నిరంతరం పేద ప్రజల పక్షాన అండగా నిలబడి పోరాటం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ అని, భారత కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ళ చరిత్ర కల్గిన పార్టీ అని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం మండల రైతు సంఘం కార్యదర్శి పాల్తియా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధిఆకారం లోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి పరిపాలనలో కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడీదారులకు మేలు కల్గించే విధానాలను అవలంభిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ కులాలు, మతాల మద్యన చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన మమీలను అన్నింటిని అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పైన ఉందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హులైనపేదలకు ఇండ్లు, ఇళ్ళ స్ధలాలు, సంక్షేమ పథకాలు అందించాలని ఆయన చెప్పారు. పూర్తి స్ధాయిలో రుణమాఫీ చేసి భూసమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. వందేళ్ళ ఉద్యమ చరిత్ర కల్గిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఉద్యమాలతోనే పార్టీకి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షానుండి పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. మండలంలో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన చెప్పారు. రానున్న స్ధానిక సంస్ధల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు గ్రామ సర్పంచ్‌లుగా, ఎంపిటిసి మెంబర్‌లుగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాదు, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల పార్టీ కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళినిరాణి, బాగం నర్సింహారావు, రాయల మాదవ్, కాశబోయిన అయోధ్య, మేకల పుల్లయ్య, అనంత పుల్లయ్య, నంబూరి నారాయణ, యలగాల నర్సింహారావు, పాలపాటి అశోక్, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

## - సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:**



ఈనెల 18వ తేదీన నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు నూతక్కి గంగాధర్ రావు (ఎన్జీఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత మెగా వైద్య శిబిరంపై బుధవారం సిపియం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బుధవారం నేలకొండపల్లి లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ సిపియం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా గత 29 నెలలుగా ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల పట్ల ప్రజల నుండి విశేషాలు లభిస్తుందన్నారు. స్థానిక సిపియం కార్యాలయంలో నెల నెల వైద్య శిబిరం, యువతి యువకులకు కంప్యూటర్ శిక్షణ, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ, దివ్యాంగులకు వ్యాపార వాణిజ్య రంగాలలో నైపుణ్య శిక్షణ వంటి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామన్నారు. నేటి ఆధునిక సమాజంలో వైద్యం అత్యంత ఖరీదైన నేపథ్యంలో పేదలు కార్పొరేట్ వైద్యం పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన చెప్పారు.గత కార్యక్రమాల అనుభవాలను క్రోడీకరించి వైద్య సేవల పట్ల ప్రజలు పేదల నుంచి వస్తున్న స్పందన ఆధారంగా ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు సంకల్పించామన్నారు. నేలకొండపల్లి పట్టణంలో పార్టీ శ్రేణులు మూడు దళాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇతర సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో అత్యంత ప్రముఖమైన వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, లివర్, నరాల సమస్యలు, చెవి, ముక్కు, గొంతు, కంటి సమస్యల పై రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ వైద్య శిబిరానికి డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబిబిఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ లింగాసాయి భార్గవ్ ఎండి, డిఎం, కార్డియాలజీ, డాక్టర్ మురుకొండ వినోద్ బాబు ఎండి, డిఎం, నెఫ్రాలజీ, డాక్టర్ దొంతుల అభిషేక్ ఎమ్మెస్, ఎంసిహెచ్ న్యూరో సర్జరీ (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ యలమూడి వినూష ఎండి, డిఎం, న్యూరాలజీ, (గోల్డ్ మెడలిస్ట్) డాక్టర్ బుగ్గవీటి గౌతం ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్, డాక్టర్ పి చంద్రశేఖర్ ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జరీ అండ్ లాప్రోస్కోపిక్, డాక్టర్ గుడిపూడి రాజేష్ ఈఎన్టి, చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి, కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్ హాజరవుతున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల సిపియం పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మందడి కోదండ రామారావు, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, ఎడ్ల తిరుపారావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, కూరపాటి ప్రసాద్, దుగ్గి నరసింహారావు, శీలం అప్పారావు, రాసాల నవీన్, బొడ్డు మధు, పొన్నం శివరాజు, ఏలూరి రామారావు, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, మీగడ లింగరాజు సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించి, గౌరవిద్దాం...

## -మండల స్పెషలాఫీసర్ రవికుమార్, ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడి

**నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్తః**



సమాజంలో ఎవ్వరికైనా సరే, ఏకులమైనా, మతమైనా ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించి, ఆదరించడమే కాక, ఆడపిల్ల మన ఇంటి మహలక్ష్మిగా గౌరవించి చదివించి, సమాజంలో గుర్తింపు పొందేలా చూడాలని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ రవికుమార్, స్ధానిక ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. 'మాఇంటి మణిదీపం' కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ-త్రీ సెంటర్ పరిధిలో ఇటీవల భూక్య సురేష్, నాగలక్ష్మి దంపతులకు ఆడపిల్ల జన్మించింది. ఈ విషయం తెలుసుకున్న నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ రవిబాబు, ఎంపిడివో యం.యర్రయ్య బుధవారం బాలిక తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళి భూక్య సురేష్, నాగలక్ష్మి దంపతులకు శాలువాలు కప్పి సన్మానించి, స్వీట్లు, పూలబొకేలను అందచేసారు. ఈ సందర్బంగా మండల స్పెషలాఫీసర్ రవికుమార్, ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ సమాజంలో స్త్రీని గౌరవించి దేవతలాగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతో ఉందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో రత్నకుమారి, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా వర్కర్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల తల్లిదండ్రులు అదృష్టవంతులు

## - జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణశ్రీ

## - పాలేరు గ్రామంలో ఘనంగా మా ఇంటి మణిదీపం

## - దంపతులను సన్మానం, ప్రశంసాపత్రం అందజేత

**కూసుమంచి, మే 14 (ప్రభాతవార్త) :**



ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రులు అదృష్టవంతులు అని జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. బుధవారం ఐసీడీఎస్ పాలేరు సెక్టార్, పాలేరు గ్రామంలో"మా ఇంటి మణిదీపం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం ఏ దంపతులకు అయితే ఇద్దరు ఆడపిల్లలు జన్మిస్తారో వారిని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అధికారులంతా హాజరై ఆ దంపతులను సన్మానించి, ప్రశంసా పత్రం అందజేయాలని నిర్దేశించిన కారణంగా బుధవారం పాలేరు గ్రామానికి చెందిన పిట్టల రాధ, నవీన్ దంపతులను, వారి కుటుంబ సభ్యులను సన్మానించామన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులు అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఆడపిల్ల ఇంట్లో తిరుగాడితే మహాలక్ష్మి అని అన్నారు. అనంతరం ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన దంపతులను సన్మానించే మంచి కార్యక్రమం తీసుకోవడం ఆడపిల్లల సంరక్షణకు పాటుపడడమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో..బేటీ పఢావో లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీతో పాటు అంగన్వాడీ టీచర్స్ కల్యాణి, ఇందిర, ఏఎన్ఎం సుహాసిని, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పవతి, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త పుష్పాలత, గ్రామపెద్దలు హాజరయ్యారు.

# సృజనాత్మకతను వెలికితీయాలి..

## - వేసవి శిబిరాలను వినియోగించుకోవాలి

## - ఖమ్మం డీఈవో సామినేని సత్యనారాయణ

**కూసుమంచి, మే 14 (ప్రభాతవార్త) :**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని ప్రోత్సహించాలని ఖమ్మం డీఈవో సామినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రాయల వీరస్వామితో కలిసి పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలను చూసి అభినందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. వేసవిలో పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి వివిధ అంశాలలో మెళకువలు నేర్చుకోవాలన్నారు. చదరంగం, క్యారమ్స్ లాంటి ఇండోర్ గేమ్స్, యోగా, కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్ బేసిక్స్, పిల్లల ఆసక్తికి అనుగుణంగా కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్, సాంస్కృతిక కార్యకలాపాల్లో తర్ఫీదు, సామాజిక సేవ తదితర అంశాల్లో శిక్షణనిస్తారన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు జుబేదా, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోవులపై క్రూరత్వం

**-ఆగని గోవుల అక్రమ రవాణా**
**-ఖబేళాలకు తరలిపోతున్న గోమాతలు**
**-అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట పడేదెలా ?**
**-నివారించడానికి పోలీసుల వ్యూహాలు**
**-పోలీసులను బురిడి కొట్టించడానికి అక్రమదారుల ప్రతి వ్యూహాలు**
**-అక్రమ రవాణా క్రమంలో బోల్తా పడిన వాహనం**
**-ఒక ఆవు మృతి, 7 ఆవులకు గాయాలు**







భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
కొందరు గోవుల అక్రమ రవాణా దారులు వారి ధనార్జనే ధ్యేయంగా గోవులపై క్రూరత్వం ప్రదర్శిస్తున్నారు. వీరి క్రూరత్వానికి ఆ గోవుల మూగ రోధన అరణ్యరోధనగా మారింది. అడ్డగోలుగా ట్రాలీ వాహనాలలో గోవులను కుక్కి, నొక్కి పెట్టి, కాళ్ళు కట్టేసి, అరవకుండా నోటికి గుడ్డలు కట్టి మరీ దారుణంగా ప్రవర్తిస్తున్నారు. ఒకవేళ పోలీసులకు దొరికితే దొంగ, దొరకకపోతే దొర అన్న చందంగా వీరి వ్యవహారం సాగుతుంది. పొరపాటున పోలీసులకు చిక్కితే వారికున్న పరిచయాలతో సామధాన దండోపాయాలతో సరైన శిక్ష పడకుండా తప్పించుకుని మరలా ఇటువంటి అక్రమరవాణాకు పూనుకుంటున్నారు. పశు సంపదను ప్రధాన పట్టణ కేంద్రాలలోని ఖబేళాలకు తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. అసలు ఇటువంటి గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఎస్పీసీఏ అనే ఒక కమిటీ ఉండగా ... కమిటీలో అధ్యక్ష, కార్యదర్శులుగా జిల్లాలోని ఉన్నతాధికారులు ఉండడం విశేషం. అయినా గోవుల అక్రమ రవాణా అరికట్టడంలో విఫలమవుతున్నారన్న బహిరంగ విమర్శలు జంతు ప్రేమికుల వద్ద నుంచి వెల్లుతున్నాయి. అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట పడేదెలా అంటూ అటు జంతు ప్రేమికులు, హిందూ, ధార్మిక సంఘాలు సతమతమవుతున్నారు.

ఒక ట్రాలీ వాహనంపై గోవులను తరలించాలంటే ఎక్కడి నుంచి తరలిస్తున్నారో అక్కడి గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి అనుమతి పత్రం, వాహనంలో గోవుకు కావాల్సిన గడ్డి, మంచినీటి సదుపాయం, కేవలం ఒక గోవునే తరలించాలనే నిబంధనలు ఉన్నా, అక్రమ రవాణా దారులు వాటిని తుంగలో తొక్కి చిన్న ట్రాలీలో సైతం 7 నుంచి 10 గోవులను ఇరికించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. బయటకు గోవులు కనిపించవద్దనే ఉద్దేశ్యంతో కనీసం గాలి సైతం ఆడకుండా దాచే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో గోవులు ఊపిరి ఆడక మరణిస్తున్నాయి.

గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాచలం చెక్‌పోస్టు వద్ద జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పటిష్ట చర్యలు చేపట్టి షిఫ్ట్‌ల వారీగా పోలీసు అధికారులను, సిబ్బందిని నియమించి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. కానీ ఇటీవల కాలంలో ఒక డీసీయం (మినీ లారీ)లో దాదాపు 30కు పైగా గోవులను కుక్కుపెట్టి పైపైన కూరగాయల ట్రేలను తరలిస్తున్నట్లుగా నాటకం ఆడి చెక్‌పోస్టు వద్ద పోలీసులను బురిడి కొట్టించి బ్రిడ్జిని దాటేశారు. ఆ డీసీయం బూర్గంపహాడ్ పోలీసులకు పట్టుబడడంతో వారి పన్నాగం బట్టబయలైంది. గోవులను బయటకు తీయగా 5 గోవుల వరకు మరణించాయి. ఒక వాహనంలో పరిమితికి మించి గోవులను ఎక్కించడం వలన సగం గోవులు గమ్యం చేరేలోపు మరణిస్తాయని అక్రమరవాణా దారులకు సైతం తెలుసు. అయినా కానీ ఇలా గోవులను అధ్వానంగా ఇరికించి తరలిస్తుంటారు. మరణించిన గోవుల మాంసాన్ని సైతం గుట్టుచప్పుడు కాకుండా మాంసపు ప్రియులకు అమ్ముకుంటున్నారా ..? లేదా మరో విధంగా వినియోగిస్తున్నారా అన్నది అంతుచిక్కని ప్రశ్న. ఈ విషయంపై పలు శాఖల అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-అక్రమ రవాణా క్రమంలో బోల్తా పడిన వాహనం**

బుధవారం తెల్లవారు జామున అశోక లైల్యాండ్ ట్రాలీ వాహనంలోచర్ల నుంచి పాల్వంచకు భద్రాచలం మీదుగా గోవులను అక్రమంగా తరలించేందుకు అక్రమరవాణా దారులు నిర్ణయించారు. చెక్‌పోస్టు వద్ద పోలీసులను గమనించి ఆ వాహనం రెడ్డిసత్రం దారిలో గల కరకట్ట మీదుగా పోలీసుల కళ్ళు కప్పి బ్రిడ్జి దాటేయాలని ప్రయత్నించారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా వాహనం అదుపు తప్పి కరకట్ట మీద నుంచి జారీ కింద పడిపడింది. ఘటన జరిగిన వెనువెంటనే డ్రైవర్ వాహనాన్ని విడిచి పరారయ్యాడు. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గోవులను రక్షించే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది సైతం వాహనాన్ని బయటకు తీసేందుకు శ్రమించారు. వాహనాన్ని పైకి తీసేందుకు వీలు కాకపోవడంతో క్రేన్ సహాయంతో కట్టపైకి తెచ్చారు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 8 గోవులలో ఒక గోవు అక్కడిక్కడే మృతిచెందగా, మరొక గోవుకు తీవ్రగాయాలు, మిగతా 6 ఆవులకు సాధారణ గాయాలయ్యాయి. గోవులను పశువైద్యాధికారి చికిత్స నిర్వహించిన అనంతరం పోలీసులు పాల్వంచలోని గోశాలలో అప్పగించారు. అనంతరం అక్రమ రవాణాకు వినియోగించిన వాహనాన్ని అదుపులోకి తీసుకుని వాహనం యొక్క నెంబర్ ద్వారా యజమాని వివరాలను ఆరా తీసారు. వాహనం యొక్క యజమాని పాల్వంచకు చెందిన షేక్ ఖాసీం, డ్రైవర్ షేక్ జానిమియాలుగా గుర్తించి ఎస్సై రామకృష్ణ ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:
సేకరణలో ఎవరైనా వారి యొక్క విధులు పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ టి వేణుగోపాల్ ఒక



ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ, పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులు పై విచారణ జరిపి పాల్వంచ మండలం సోమల గూడెం, చంద్రుగొండ మండలం తుంగారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.

# అభివృద్ధి పనుల్లో మోడల్‌గా మధిర నియోజకవర్గం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

బోనకల్, ప్రభాతవార్త :
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని మోడల్ గా తెలుపుతానని డిప్యూటీ సీఎం భట్టి బోనకల్ మండల పరిధిలోని కలకోట నుండి మోటమర్రి వరకు 20 కోట్ల రూపాయలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు, 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న మత్స్య సంఘ భవన నిర్మాణ పనులకు, రావినూతల గ్రామంలో 280 లక్షల రూపాయలతో రావినూతల నుండి ఆళ్లపాడు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, 800 లక్షల రూపాయలతో రావినూతల నుండి గోవిందాపురం వరకు బిటి రోడ్ రెనివల్ పనులకు డిప్యూటీ సి.ఎం. బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైరా



ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్, పున్నంచందర్, ఎంపిడివో లు, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మాజీ జెడ్పిటిసి మొదుగు సుధీర్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల కళ్యాణిఖనీ మందమర్రి స్వర్ణోత్సవాల లోగోను ఆవిష్కరించిన సీఎండీ

కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:



1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణిఖనీ ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది . ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదాల్లో స్థిరపడ్డారు సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారు. ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, మరియు దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు. ఈ పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ బలరాం గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి లోగోను వారి చేతులు మీదుగా ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ ( పా), సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ కే వెంకటేశ్వర్లు, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ గారు, సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ డైరెక్టర్ ( పా) మాట్లాడుతూ.... పాఠశాల కరస్పాండెంట్ ఎస్. శ్యాంసుందర్‌ను, హెడ్మాస్టర్ జే. పురుషోత్తం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.